

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


ఆంధ్రుల కలల సాకారం..
మన అమరావతి
చట్టబద్ధం!
5

# విద్యతో పాటు..
# విలువలూ ముఖ్యం



- నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం నా ఉపాధ్యాయులే
- డాన్‌బాస్కో అంటే ప్రేమ, సేవ
- కలిసికట్టుగా బలోపేతం చేద్దాం
- మంగళగిరి డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్

2

జీవితంలో విలువలు ఎంతో ముఖ్యమని, వాటిని విద్యార్థులు అలవర్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్బోధించారు. మంగళగిరిలో డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు శనివారం మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనాథలను అక్కున చేర్చుకున్న డాన్‌బాస్కో ఎందరికో ఆశ్రయమిచ్చి, ప్రయోజకులను చేసిందన్నారు. విద్యతో పాటు విలువలను పెంపొందిస్తున్న డాన్‌బాస్కో ప్రస్థానం ఆదర్శనీయమన్నారు. ఆ సంస్థకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెయ్యేళ్లపాటు సేవలు అందించేలా.. అందరం కలిసి డాన్‌బాస్కోను మరింత బలోపేతం చేద్దామని పిలుపు ఇచ్చారు.



విశాఖ ఎకనామిక్ రీజియన్‌తో..
## ఉత్తరాంధ్రకు బంగారు భవిష్యత్
- చంద్రబాబు దూరదృష్టికి ఇది నిదర్శనం 4
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

## అప్పులపై బొత్స అసత్యాలు
- జగన్ చేసిన అప్పులు, పెట్టిన బకాయిలు తీర్చడానికే నేడు అప్పులు
- లూటీ కోసం నాడు జగన్.. అభివృద్ధి కోసం నేడు అప్పులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా స్పష్టీకరణ

7



## విద్యార్థుల వికాసమే ధ్యేయం
- ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి కృషి
- మంత్రి లోకేష్ అభినందనలు 3

## దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర



- ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం కీలక మలుపు
- రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- సజీవ చరిత్ర ఆడియో రూప పుస్తకావిష్కరణ 5

రెవెన్యూ సంస్కరణల పేరిట
## జగన్ భూ కుంభకోణం
- భూ దోపిడీకి చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల భూములకు రక్షణ
- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి
- మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టీకరణ 3



రాజధాని గ్రామాల్లో అభివృద్ధి పనులకు..
## వారంలో డీపీఆర్‌లు
- నెలరోజుల్లో పనులు ప్రారంభం
- రాజధాని రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం

6



# మెస్సీ మేనియా..!



- భారత్‌లో మొదలైన గోట్ పర్యటన
- కోల్‌కతా, హైదరాబాద్‌ల్లో అభిమానుల సందడి
- కోల్‌కతాలో 70 అడుగుల విగ్రహం ఆవిష్కరణ
- మ్యాచ్ ఆడకపోవటంపై అభిమానుల ఆగ్రహం
- సాల్ట్‌లేక్ స్టేడియంలో విధ్వంసం
- హైదరాబాద్‌లో సాఫీగా కార్యక్రమాలు
- ఉత్సాహంగా మీట్ అండ్ గ్రీట్, ఎగ్జిబిషన్ మ్యాచ్

17

## తాడేపల్లి పెద్ద డైరెక్షన్‌లోనే పరకామణి కుంభకోణం



- జగన్‌రెడ్డి చెప్పినట్లు అంత చిన్న కేసు కాదు..
- నాడు నిందితుడికి అనుకూలంగా పనిచేశారు
- గన్ పెట్టి ఎందుకు బెదిరించారో చెప్పాలి
- ఒత్తిడి తెచ్చిన పెద్దలెవరో బహిర్గతం చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య 4

చైతన్యరథం

# విద్య ఎంత ముఖ్యమో..

# విలువలు కూడా అంతే ముఖ్యం

- నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం నా ఉపాధ్యాయులే
- డాన్‌బాస్కో అంటే ప్రేమ, సేవ
- కలిసికట్టుగా బలోపేతం చేద్దాం
- మంగళగిరి డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): విద్య ఎంత ముఖ్యమో విలువలు కూడా అంతే ముఖ్యమని, తాను ఈ స్థాయికి వచ్చానంటే కారణం ఉపాధ్యాయులే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు శనివారం మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. డాన్ బాస్కో ప్రేమ్ నివాస్ పాఠశాల వ్యవస్థాపకులు రెవరెండ్ ఫాదర్ తోమస్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ అన్నారు. అనాథలకు అమ్మగా, నాన్నగా మారిన వ్యవస్థ డాన్ బాస్కో. ఇల్లు లేని వారికి ఇల్లు అయింది, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల్లో విద్యతో పాటు విలువలు అందిస్తోంది. పెద్దలు చెప్పినట్లు కృతజ్ఞతా భావం చాలా అవసరం. మనం గొప్ప పనులు చేయలేకపోవచ్చు.. కానీ మనం చేసే చిన్న చిన్న పనులు ప్రేమతో చేయవచ్చని మదర్ థెరిసా చెప్పారు. ప్రేమతో గొప్ప సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాన్ బాస్కో ప్రేమ నివాసానికి గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





### వ్యక్తిగతంగా అండగా ఉంటా..

విద్య ఎంత ముఖ్యమో విలువలకు కూడా అంతే ముఖ్యం. మీరు జీవితంలో అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు విలువలతో కూడిన నిర్ణయం చాలా ముఖ్యం. విజయానికి దగ్గరి దారులు ఉండవు. దానికి ఉదాహరణే డాన్ బాస్కో. ప్రేమతో అనేక సేవలు మనకు అందిస్తున్నారు. డాన్‌బాస్కో 50 ఏళ్లు కాదు..వెయ్యేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నాను. అందుకు వ్యక్తిగతంగా నేను అండగా ఉంటాను. అందుబాటులో ఉండి సాయం అందజేస్తాను. మంచి ఉద్దేశంతో ప్రారంభమైన పాఠశాలకు మద్దతుగా నిలుస్తాం. ఇదో బాధ్యతగా మేం భావిస్తున్నాం. దివ్యాంగులకు అండగా నిలబడాలనే పవిత్ర లక్ష్యంతో డాన్ బాస్కో పాఠశాలను ప్రారంభించారు. దివ్యాంగులను సొంత పిల్లలుగా భావించారు. సేవా భావంతో వారి ప్రగతికి కృషిచేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరూ అంటారు. మంగళగిరిలో 35 మంది విద్యార్థులతో డాన్ బాస్కో పాఠశాల ప్రారంభమైంది. అప్పుడే డాన్ బాస్కో ప్రేమ నివాసం అని పేరు పెట్టారు. మా అందరికీ డాన్ బాస్కో గానే తెలుసు. కానీ ప్రేమ నివాసం అనే పేరు మాకు తెలియదు. అది తెలుసుకున్న తర్వాత వారి పవిత్ర ఆలోచన అర్థమైంది. చదువుతో పాటు ప్రేమ అందించాలనే ఆలోచన గొప్పదని మంత్రి లోకేష్ అభినందించారు.

### నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం ఉపాధ్యాయులే

గడచిన 50 ఏళ్లుగా దివ్యాంగులను ఆదుకున్నారు. వారికి కృత్రిమ అవయవాలు అందించారు. దివ్యాంగులకు కౌన్సిలింగ్ ఇచ్చి సమాజంలో గౌరవంగా ఎలా జీవించాలో నేర్పారు. తెలుగు మీడియం పాఠశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఉన్నారు. ఎయిడెడ్ వ్యవస్థ రద్దయి మూడేళ్లు అయిందని, తమను ఆదుకోవాలని గతంలోనే మీరు కోరారు. విద్యాశాఖ మంత్రిగా నేను ఆ బాధ్యతను స్వీకరిస్తానని హామీ ఇస్తున్నా. చదువుకునేప్పుడు మనం ఎక్కువ సమయం ఉపాధ్యాయులతోనే గడుపుతాం. నేను ఈ రోజు ఈ స్థాయికి వచ్చానంటే దానికి కారణం మా ఉపాధ్యాయులే. మంజులా మేడమ్, నారాయణ, రాజిరెడ్డి సార్‌లు నన్ను తీర్చిదిద్దారు. మీరు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను, మీకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలను మర్చిపోవద్దు. పాఠశాలకు సాయం అందించాలి. ఇక్కడున్న టీచర్లందరికీ నా అభినందనలు. వారికి అన్ని విధాల అండగా నిలబడతామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### కలిసికట్టుగా బలోపేతం చేద్దాం

1972లో ఫాదర్ తోమస్ చిన్నప్ప సమాజాన్ని వేరే కోణంలో చూశారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో వికలాంగ బాలుడిని చూసి కేవలం అతడిని అక్కున చేర్చుకోడమే కాకుండా.. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయం ఉద్యమంలా మారింది. కరుణ, మానవత్వం, ధైర్యాన్ని ఆయన మనకు అందించారు. ఆయనకు కృతజ్ఞతలు తెలపాల్సిన బాధ్యత మనపై ఉంది. సమాజంలో ఉన్న అన్ని సమస్యలను ఒక వ్యక్తి, వ్యవస్థ తీర్చలేదు. అందరం కలిసికట్టుగా పనిచేసినప్పుడే మనం ఆశించిన మార్పు సాధ్యమవుతుంది. గడచిన 50 ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నేను ఎప్పుడు సాయం కోరినా మీరు నాకు అండగా నిలిచారు. అది నేను జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను. బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తాను. కలిసికట్టుగా ఈ పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. దేశంలోనే అద్భుతమైన పాఠశాలగా తీర్చిదిద్దుదాం. ఏ పవిత్ర లక్ష్యంతో ఈ పాఠశాల ప్రారంభమైందో దానిని కలిసికట్టుగా ముందుకు తీసుకెళదామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల వికాసమే ధ్యేయం

**- ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి కృషి**
**- మంత్రి లోకేష్ అభినందనలు**

*అమరావతి (చైతన్యరథం): విద్యార్థుల మానసిక వికాసానికి నిబద్ధతతో కృషి చేస్తున్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రకాశం జిల్లా కొండపి మండలం జార్లపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులుగానూ విధులు నిర్వర్తిస్తున్న మంచికంటి వెంకటేష్ మాస్టారు పిల్లల వికాసానికి బడినే కేంద్రంగా చేసుకొని అమలు చేస్తున్న బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, తెలుగులో కథలు, కవితలు, వ్యాసాలు రాయించేలా తీర్చిదిద్దడం ప్రశంసనీయం. సెలవు రోజుల్లో విద్యార్థులను సమీప ప్రాంతాలలో విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తూ ప్రకృతి, పర్యావరణం, చరిత్రపై అవగాహన కల్పించడం విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తుంది. విద్యాలయాల్లో గ్రంథాలయాల ఆవశ్యకత వివరిస్తూ.. సెలవు రోజుల్లో మంచికంటి మాస్టారు చేపట్టిన ప్రచారం చాలా మంచి కార్యక్రమమని మంత్రి లోకేష్ అభినందించారు.*



### రెవెన్యూ సంస్కరణల పేరిట

# జగన్ భూ కుంభకోణం

- **22 ఏ జాబితాలో చేర్చి రైతులను ఇబ్బంది పెట్టారు**
- **భూ దోపిడీకి చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం**
- **ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల భూములకు రక్షణ**
- **రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి**
- **మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టీకరణ**



అమరావతి (చైతన్యరథం): జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజల భూములకు పూర్తిగా భద్రతే లేకుండా పోయిందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. భూ రికార్డులను తారుమారు చేసి వేల ఎకరాల రైతుల భూములను కబ్జా చేశారన్నారని శనివారం ఒక ప్రకటనలో మంత్రి అనగాని ఆరోపించారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితాలో చేర్చి లావాదేవీలను అడ్డుకున్నారు. భూమి ఉన్న రైతే తన భూమిని అమ్మలేని, కొనలేని, అభివృద్ధి చేసుకోలేని దుస్థితిని వైసీపీ ప్రభుత్వం సృష్టించింది. ఒకవైపు ఇడుపులపాయలో అసైన్డ్ భూములను కబ్జా చేస్తూనే మరోవైపు తాడేపల్లిలో బలహీన వర్గాలకు చెందిన భూములను లాక్కున్న పెత్తందారుడిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడు. తెల్లోళ్లు దేశాన్ని దోచుకుంటే.. రెవెన్యూ సంస్కరణల పేరుతో ప్రజల భూములను జే గ్యాంగ్ దోచుకుంది. ప్రజల భూములను వారి ప్రమేయం లేకుండా వారికి ఇష్టమొచ్చిన వారి పేర్లు మీద మార్చుకునేలా భయంకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. జాయింట్ ఎల్‌పీఎం పేరుతో రైతులపై లక్షల రూపాయిల భారం మోపి ఆర్థికంగా నాశనం చేశారు. పాస్ పుస్తకాలపై ఉన్న రాజముద్రను తీసేసి జగన్ బొమ్మను ముద్రించనట్లే రైతుల పేర్లు మార్చి వైసీపీ నేతల పేర్లు ఎక్కించుకొని రైతులను రోడ్డున పడేశారు. బొమ్మల పిచ్చితో రూ.750 కోట్ల ప్రజాధనాన్ని జగన్ రెడ్డి వృథా చేశాడని మంత్రి అనగాని ధ్వజమెత్తారు.

**ప్రజల భూములకు భద్రతే లక్ష్యం**

ఈ భూ దోపిడీ పాలనకు ముగింపు పలికింది కూటమి ప్రభుత్వం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను పూర్తిగా రద్దు చేసి ప్రజల భూములకు చట్టపరమైన రక్షణ కల్పించింది. ప్రైవేట్ భూములను 22 ఏ జాబితాలో చేర్చకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జాయింట్ ఎల్‌పీఎంను రద్దు చేసి రైతులపై మోపిన భారాన్ని తొలగించింది. రైతులకు తిరిగి రాజముద్ర ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేశాం. జగన్ హయాంలో రీ-సర్వే పేరిట 6,688 గ్రామాల్లో జరిగిన అక్రమాలపై వచ్చిన వేలాది ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భూమి అంటే రైతుకు జీవనం. భూమి అంటే బడుగు బలహీన వర్గాల బిడ్డల భవిష్యత్తు. ఆ భవిష్యత్తును కాపాడేందుకు ప్రజల పక్షాన నిలబడేది కూటమి ప్రభుత్వం మాత్రమే. భూ భద్రత, రైతు హక్కులు, ప్రజల ఆస్తుల రక్షణ ఇవే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనగాని ఉద్ఘాటించారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

**- ఇచ్చిన హామీలతో పాటు చెప్పనివి కూడా అమలు చేస్తున్నాం**
**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టీకరణ**
**- విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి ఇళ్ల పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......సెంటు భూముల్లో ఆప్షన్-3 గృహాల స్వాధీన పత్రాలు అందజేయడంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కృషి అభినందనీయమన్నారు. ఆ ప్రాంతాలు కూడా భవిష్యత్తులో అభివృద్ధి చెందుతాయి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్‌పై సీఎం చంద్రబాబునాయుడు 9 జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను కూడా గత వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. నేడు కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణం కోసం అదనంగా ఎస్సీ, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, మరీ వెనుకబడిన వారికి రూ.1 లక్ష చొప్పున సాయం చేస్తోందని మంత్రి డా.స్వామి తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. వృద్ధులకు పింఛను రూ. 200 నుంచి రూ. 2 వేలు, రూ.2 వేల నుంచి రూ. 4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్‌కి 5 ఏళ్లు పట్టింది. ఆడపడుచులకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం -2 పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్ల చొప్పున ఉచితంగా ఇస్తున్నాం. ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నాం. అన్న క్యాంటీన్లల్లో ఎవరైనా సరే 5 రూపాయలకే భోజనం చేసే సదుపాయం కల్పించాం. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఈ క్రమంలో ఆరుగురు పిల్లలున్నవారికి కూడా డబ్బులొచ్చాయి. ఇలా చెప్పినవన్నీ చేసుకుంటూ వెళ్తున్నాం. ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలు, బీసీలందరికీ ఇళ్లపై సోలార్ కరెంటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి డా.స్వామి తెలిపారు.

# 21న రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో

- **54 లక్షల మందికి పైగా పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు భారీ ఏర్పాట్లు**
- **వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 5 ఏళ్లలోపు పిల్లల్లందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్‌ల్లో పోలియో చుక్కలు వేసేందుకు ఇప్పటికే 61,26,120 డోస్‌లను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించారని తెలిపారు.

డిసెంబరు 21 పోలియో దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయిలో పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారని, ఆ రోజు పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 76,534 బృందాలు పోలియో చుక్కలు వేస్తాయని మంత్రి పేర్కొన్నారు. భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు




ముందస్తు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని తెలిపారు.

1704 మెడికల్ అధికారులు, 39,494 ఇతరులు (ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు), 4206 మంది పర్యవేక్షకులు నేషనల్ ఇమ్యునైజేషన్ డే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పల్స్ పోలియో ఏర్పాట్లకు సంబంధించి వైద్యారోగ్య శాఖ కార్యదర్శి అధ్యక్షతన స్టేట్ టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగిందన్నారు. జిల్లా, పట్టణ, మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాలు జరుగుతున్నాయని, ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ లేఖలు రాశారని మంత్రి పేర్కొన్నారు.

**1854 మొబైల్ బృందాలు-1140 ట్రాన్సిట్ బూత్‌లు**

పలు ప్రాంతాల్లో తిరిగేందుకు మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి మొబైల్ బృందంలో ఒక మెడికల్ ఆఫీసర్ తో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. ఈనెల 21 నుండి 23 వరకు మొబైల్ బృందాలు పర్యటిస్తాయి. ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి 5 ఏళ్లలోపు పిల్లలందరినీ పరిశీలించి, వారికి పోలియో చుక్కలు వేస్తారు. అన్ని ట్రాన్సిట్ పాయింట్లలో (బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రధాన ఆస్పత్రులు, మేళాలు, బజార్‌లు మొదలైనవి) ఈనెల 21 నుండి 23 వరకు మొబైల్ బృందాలు పర్యటిస్తాయి. గుర్తించిన పలు ప్రాంతాలను (స్లమ్‌లు, సంచార జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుక క్షేత్రాలు, ఇతర వలస ప్రాంతాలు) కవర్ చేయడానికి 1854 మొబైల్ బృందాలు పనిచేస్తాయి. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మేళాలు, బజార్‌లు, పర్యాటక ప్రదేశాలలో 1140 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశారని శనివారం ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## విశాఖ ఎకనామిక్ రీజియన్‌తో..

# ఉత్తరాంధ్రకు బంగారు భవిష్యత్

- విజనరీ చంద్రబాబు దూరదృష్టికి ఇది నిదర్శనం
- జగన్ హయాంలో రాష్ట్రం అధోగతి
- నేడు కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేకమైన అభిమానం మాత్రమే కాదు.. ఎంతో దూరదృష్టితో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు చోదకశక్తిగా విశాఖ నగరాన్ని ఆయన భావిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను అనుసంధానిస్తూ ఏర్పాటు చేసిన విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్) ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి చరిత్రాత్మక మలుపని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ తొలి స్టీరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరగడం అభివృద్ధి ప్రయాణానికి బలమైన పునాది అని పల్లా పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా ఏరియల్ సర్వే నిర్వహించి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కీలక మంత్రులతో ప్రత్యేక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం ఆయన పాలనా నిబద్ధతకు నిదర్శనమన్నారు. వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్ నిర్వహణతో విశాఖకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరుగుతుందని చెప్పారు.

సుమారు 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన విశాఖ ఎకనామిక్ రీజియన్, నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ రీజియన్ పరిధిలో ఏడు గ్రోత్ సెక్టర్లు, 49 కీలక ప్రాజెక్టులు అమలులోకి రానున్నాయని, 2031 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని క్షుణ్ణంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

**వైసీపీది విధ్వంస పాలన**

2019-2024 మధ్య జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధ్వంసకర పాలన రాష్ట్రంలో సాగిందని పల్లా తీవ్రంగా విమర్శించారు. ఐటీ కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమివేయడం, అభివృద్ధి స్థానంలో కూల్చివేతలకే పరిమితమైన పాలన జరగడం వైసీపీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పేదల కోసం 5 రూపాయలకే భోజనం అందించిన అన్న క్యాంటీన్లను కూడా మూసివేయడం వైసీపీ పాలనలోని అమానుషత్వానికి నిదర్శనమన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించాల్సిన సమయంలో వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విశాఖ స్టీల్‌ప్లాంట్ మరింత బలోపేతం**

విశాఖకు రైల్వే జోన్ రావడం, ప్రైవేటీకరణ అవుతుందనే అపోహలు సృష్టించిన స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచే కాకుండా రాష్ట్రం నుంచీ నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వ కృషి ఫలితమని పల్లా తెలిపారు. ఐటీ సంస్థలకు తక్కువ ధరకు భూములు కేటాయిస్తున్నారని విమర్శలు చేసే వారు గతాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి కోసం ఎకరం భూమిని ఒక రూపాయికే కేటాయించిన చరిత్ర ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసం తక్కువ ధరకు భూములు కేటాయించడం కొత్త విషయమేమీ కాదన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల చోటుచేసుకున్న కన్వేయర్ బెల్ట్ ఘటనలపై విచారణ కొనసాగుతోందని, నివేదికల ఆధారంగా కొన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పల్లా తెలిపారు. వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయని, ఎవరైనా బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ప్రభుత్వం ముందువరుసలో ఉంటుందని, యాజమాన్యం, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే విజిలెన్స్ విచారణ చేపట్టి, సమర్థవంతమైన అధికారులను నియమించి స్టీల్ ప్లాంట్‌ను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

విధ్వంసకర వైసీపీ పాలనతో అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్‌ను, విజనరీ నాయకుడు చంద్రబాబు దూరదృష్టితో మళ్లీ అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను కచ్చితంగా సాధించి, విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దుతామని పల్లా ధీమా వ్యక్తం చేశారు.

# తాడేపల్లి పెద్ద డైరెక్షన్‌లోనే పరకామణి కుంభకోణం

- జగన్‌రెడ్డి చెప్పినట్లు అంత చిన్న కేసు కాదు..
- నాడు నిందితుడికి అనుకూలంగా పనిచేశారు
- గన్ పెట్టి ఎందుకు బెదిరించారో చెప్పాలి
- ఒత్తిడి తెచ్చిన పెద్దలెవరో బహిర్గతం చేయాలి?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య




మంగళగిరి (చైతన్యరథం): పరకామణి కేసు గురించి వార్తలు రాసిన మీడియా ప్రతినిధులపై 2023 జూన్ 2న కేసులు పెట్టి గన్‌తో పోలీసులు ఎందుకు బెదిరించారో అప్పటి ఎస్పీ వివరణ ఇవ్వాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కేసు గురించి వార్తలు రాసిన జర్నలిస్టులకు పక్క ప్రణాళిక ప్రకారం యూపీఐ ద్వారా డబ్బులు పంపి.. నిమిషాల వ్యవధిలోనే వారిపై కేసులు బనాయించారని మండిపడ్డారు. 2023లో చోటు చేసుకున్న పరిణామాలు, జర్నలి స్టుల ఫోన్ కాల్స్ బెదిరింపులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. 2023 జూన్ 30న ఓ టీవీ ఛానల్ పరకామణి కేసు వివరాలు.. నిందితుడు రవికుమార్ ఆస్తుల వివరాలు గురించి వీడియో విడుదల చేశారు. ఆ ప్రోమో విడుదల తరు వాత జర్నలిస్టులకు బెదిరింపులు మొదలయ్యాయి. జర్నలిస్టులు నిందితులకు తలొగ్గక పోవడంతో జూలై 02న 10.35 గంటలకు ఓ జర్నలిస్టు అకౌంట్‌కు గూగుల్ పే ద్వారా రూ.10 వేలు పంపించారు. ఆ తరువాత ఐదు నిమిషాల వ్యవధిలోనే 10.40 గంటలకు వారిపై ఎఫ్ఐఆర్ నెం.90/2023 నమోదు చేశారు. తిరుమల టూటౌన్‌లో పక్కా ప్లాన్ ప్రకారం కేసులు పెట్టారు. నిందితులు జర్నలిస్టులపై అక్రమ కేసు బనాయించి బెదిరించాలని చూశారని మండిపడ్డారు. అప్పటి సీఐగా పని చేసిన చంద్రశేఖర్ కూడా ఇందులో భాగమన్నారు. గన్‌తో బెదిరించి పరకామణి కేసు వివరాలు, వీడియోలు తీసుకోవాలని చూశారన్నారు. ఆనాడు ఎస్పీగా పనిచేసిన వ్యక్తి కూడా ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుందన్నారు.

**జర్నలిస్టులను ఎందుకు బెదిరించారు?**

ఆనాడు పోలీసులపై ఒత్తిడి చేసిన పెద్దలు ఎవరు? సీఎం కార్యాలయం నుంచి ఎవరు ఒత్తిడి చేశారో వెంటనే చెప్పాలని కోరారు. ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి లాంటి పెద్ద మనుషులు ఒత్తిడి తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. జర్నలి స్టులపై సీఐ ఎందుకు తుపాకీ పెట్టి బెదిరించారో చెప్పాలన్నారు. జర్నలిస్టుల ఫోన్లు తీసుకుని వారి కెమెరాలను ఎందుకు ధ్వంసం చేశారో చెప్పాలన్నారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చిన ఆనాటి పెద్దలు ఎవరో విచారించాలని కోరారు. వ్యవస్థలన్నీ నిందితుడి తరపునే అండగా నిలిచాయని మండిపడ్డారు. జర్నలి స్టులకు 41ఏ నోటీసు ఎందుకు ఇచ్చారు. అందరిని ఎందుకు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వారిని గన్ పెట్టి ఎందుకు బెదిరించా రు అనే ప్రశ్నలపై వివరణ ఇవ్వాలని అప్పటి ఎస్పీని కోరారు. పరకామణి కేసులో ఈ అంశం కూడా పరిగణలోకి తీసుకొని దర్యాప్తు చేయాలని సూచించారు. రవికుమార్‌కు ఈ ఆస్తులలో చెన్నైలోని పాండి బజార్‌లో పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ ఉన్నదా లేదా అనేది, అతని బినామీల ఆస్తులపై విచారణ అధికారులు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

**దొంగలకు జగన్ ఎందుకు అండగా నిలుస్తున్నారు**

పరకామణిలో చోరీ తరువాత నిందితుడు ఆస్తులు అమాం తం పెరిగాయని ఆరోపించారు. తమిళనాడు రాష్ట్రంలో నిందితు డు బినామీల పేరుతో చాలా ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఆరోపించా రు. రవికుమార్ ఆస్తులకు బినామీగా ఉన్న వ్యక్తి భూమనకు అత్యంత ఆప్తుడని ఆరోపించారు. పరకామణి కేసు చాలా చిన్న చోరీ అంటున్న జగన్మోహన్‌రెడ్డి.. ఆనాడు ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిందితుడు రవికుమార్‌కు ఎందుకు అనుకూలంగా మార్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిందితులను వెనకేసుకొస్తు న్న జగన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అత్యంత సున్నితమైన, మతపరమైన అంశాలపై, ముఖ్యంగా ఇతర మతా లకు సంబంధి చిన విషయాలపై వ్యాఖ్యానించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు.

## ఒకే రోజు 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన..

# రాష్ట్రచరిత్రలో సువర్ణాధ్యాయం

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ
- అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపనలు
- విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ నగరంలో ఒకేరోజు 9 ఐటీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ శంకుస్థాపనలు చేశారని, ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో నగర శాసన సభ్యులతో కలిసి శనివారం ఉదయం మంత్రి డా. స్వామి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....విశాఖ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు తొమ్మిది జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు చేసి, ఉత్తరాంధ్రను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్నారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. విశాఖలో శుక్రవారం ఏరియల్ సర్వే అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్‌పై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదన్నారు. వైసీపీ నేతలకు చేతనైతే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలి తప్ప తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని మంత్రి డా. స్వామి హితవు పలికారు.

# దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర

- ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం కీలక మలుపు
- రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- సజీవ చరిత్ర ఆడియో రూప పుస్తకావిష్కరణ



హైదరాబాద్(చైతన్యరథం): రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన పేరు ఎప్పటికీ నిలిచిపోతుందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. ఆడియో రూపంలో రూపొందించిన 1984 ఆగస్టు పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తకాన్ని ఎఫ్ఎన్‌సీసీలో నిర్వ హించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆవిష్కరిం చారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మా తెలుగు తల్లికి గీతాలాపన జరిగింది. జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీడీ జనార్దన్ చైర్మన్‌గా ఉన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఈ సజీవ చరిత్ర పుస్తకం ఆడియో ఆవిష్కరణ జరిగింది. ఇందులో సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, నందమూ రి రామకృష్ణ, సినీ నిర్మాత కె.ఎస్.రామారావు, బొల్లినేని క్రిష్ణయ్య, చైతన్యరాజు, పుస్తక రచయిత విక్రమ్ పూల, ఆడియో పుస్తకానికి గాత్రధారణ చేసిన గాయత్రి, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులు రామ్మోహన్‌రావు, గుమ్మడి గోపాలకృష్ణ, మండవ సతీష్, మధు సూదనరాజు, బిక్కి కృష్ణ, ప్రొఫెసర్ వెంకట్, పర్వతనేని రాం బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రచయిత విక్రమ్ పూల పుస్తక పరిచయం చేశారు. స్వాగతోపన్యాసం చేసిన కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్.. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగాల్లో చేసిన కృషిని వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురందేశ్వరి కీలకోపన్యా సం చేశారు. 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం ఎన్టీఆర్ జీవి తంలోనే ప్రధాన సంఘటన అని, అంతేకాకుండా దేశ రాజకీ యాలను పూర్తిగా మార్చివేసిన ఘటన అని పేర్కొన్నారు. ఈ సంఘటన జరగక ముందు దేశంలో పార్టీ ఫిరాయింపులు, ప్రభు త్వాలను పడగొట్టే అనైతిక చర్యలు జరిగేవని, అయితే ఎన్టీఆర్ ఆయనకు మద్దతు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షాలు, మీడియా, ప్రజా స్వామ్య వాదులు చేసిన పోరాటం వల్ల 1985 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ భావజాలాన్ని నలుదిక్కుల వ్యాపింపజేస్తున్న ఎన్టీఆర్ కమిటీ లిటరేచర్ సభ్యులకు చైర్మన్ టీడీ జనార్దన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయించడంలో, ఎన్టీఆర్ పేరిట బంగారు నాణెం విడుదల చేయించడంలో తన వంతు కృషి చేశాను అని, కొంతమేర నాన్నగారి రుణాన్ని తీర్చుకోగలిగాను అని తెలిపారు.

**ఎన్టీఆర్ పేరు అజరామరం**

టీడీ జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించినా అందరికీ గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు..ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలన సాగిందని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాల భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశంతో కమిటీ ఏర్పాటు చేశారని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్‌పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని వివరించారు. ఎన్టీఆర్ పేరు ని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

**ఎన్టీఆర్ ప్రోత్సాహంతోనే ఎమ్మెల్యే, మంత్రిని అయ్యా**

సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అతి సామాన్యుడైన తనను రాజకీయంగా ప్రోత్సహించడం వల్లే ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే ను కాగలిగానని, మంత్రిని కాగలిగానని తెలిపారు. పేదరికాన్ని ముద్దాడిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, పేదోళ్ల ఆకలి గురిం చి, సంక్షేమం గురించి ఆలోచించిన ఎన్టీఆర్ తన గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని పేర్కొన్నారు.

**విశ్రాంతి తీసుకోమని సూచించినా..**

ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ 1984 ఆగస్టు నాటి రాజకీయ పరిస్థితులు తమ కుటుంబాన్ని ఏ విధంగా ఆవేదనకు గురి చేశాయో గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తమ మాతృమూర్తి క్యాన్సర్‌తో బాధపడుతుందని, తండ్రి అమెరికాలో గుండె ఆపరేషన్ చేయించుకుని తిరిగి వచ్చిన సమయంలో పదవీచ్యుతుడిని చేశారని గుర్తుచేశారు. విశ్రాంతి తీసుకోమని వైద్యులు సూచించినా ప్రజల్లోకి వెళ్లి ప్రజాస్వామ్య పోరాటం చేసినట్లు తెలిపారు. కాగా సజీవ చరిత్ర గాత్రధారణ చేసిన గాయత్రిని పురందేశ్వరి, టీడీ జనార్దన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, ఇతర సినీ పెద్దలు వందలాదిగా పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో 98 శాతం హామీల అమలు

- రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు
- కూటమి ప్రభుత్వంలో ఆలయాలకు పూర్వవైభవం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- కర్నూలు జోన్ పరిపాలనా భవనం ప్రారంభం



కర్నూలు (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరంలో రూ.4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్, జిల్లా కలెక్టర్ ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం విజయవాడ గొల్లపూడిలో ఉన్నట్లుగానే, రాయల సీమకు కర్నూలులో ఈ ఆధ్యాత్మిక భవనం ఏర్పాటు చేయడం అత్యంత సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యాలయ సముదాయంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయంతో పాటు ఇంజ నీరింగ్, తదితర కార్యాలయాలు సముదాయాలు కూడా ఉన్నాయ ని, నూతన కార్యాలయం కర్నూలు నుంచి కాణిపాకం పనిచేస్తుం దన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో దేవాదాయ శాఖలో 98 శాతం నెరవేర్చామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 2372 మంది అర్చకులకు కనీస వేతనం కింద ప్రతి నెలా రూ.15 వేలు ఇస్తున్నామన్నారు. వేద విద్య నేర్చుకున్న 599 మంది అర్హులైన వేద పండితులకు సంభావన కింద నెలకు రూ.3 వేలు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేల చొప్పున వేతనం ఇస్తున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొ న్నారు. ఆలయాల ట్రస్ట్ బోర్డుల్లో పాలకవర్గంలో బ్రాహ్మణుల్లో ఒకరిని, నాయీ బ్రాహ్మణుల్లో ఒకరిని సభ్యులుగా చేర్చేందుకు చట్టం తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆలయాల న్నింటిని టూరిజం సర్క్యూట్ కింద చేర్చి, టెంపుల్ టూరిజంను రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేవాదా య ఆస్తులను, ఆలయ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో 21 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగుతోందని, 74 ఆలయాల్లో వారానికి ఒకరోజు, రెండురోజులు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1058 ఆలయాలలో పునర్నిర్మాణ పనులకు రూ.846 కోట్లు నిధులు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు ఆగమ పండితులు, వేద పండితులు తేదీలను నిర్ణయించడం జరిగిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. త్వరలో ఈ అంశంపై చీఫ్ సెక్రటరీ, ఇతర శాఖల కార్యదర్శులు హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలి పారు. 2028లో కృష్ణా నది పుష్కరాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

# చంద్రబాబు విజన్..లోకేష్ కృషితో కాగ్నిజెంట్



- విశాఖ కార్యకలాపాలు శుభారంభం: మంత్రి మండిపల్లి

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రం ఐటీ రంగంలో వేగంగా ముందు కెళు తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. విశా ఖపట్నాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా మరో కీలక మైలు రాయిగా కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం కావడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. రూ.3,740.31 కోట్ల భారీ పెట్టుబడులతో కాగ్నిజెంట్ సంస్థ విశాఖలో కార్యకలాపాలు ప్రారం భించడం ద్వారా సుమారు 41,967 మందికి ప్రత్యక్షంగా ఉద్యో గావకాశాలు కల్పించబడనున్నట్లు మంత్రి వివరించారు. ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించ డంలో, సులభ వ్యాపార విధా నాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాలను ఇస్తు న్నాయని పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్థాయి ఐటీ గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో కాగ్నిజెంట్ వంటి సంస్థల రాక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఐటీ, ఎలక్ట్రా నిక్స్, స్టార్టప్ సంస్థలు రాష్ట్రానికి రావడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముం దుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# మహోన్నత నాయకుడు వాజ్‌పేయి

- శతజయంతిలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం
- కూటమితో పాలనతోనే అభివృద్ధి సాధ్యం
- సుపరిపాలన సభలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



నంద్యాల(చైతన్యరథం): నంద్యాలలో అటల్ – మోదీ సుపరిపాలన బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమితో పాలనతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతం. ఈ కార్యక్రమానికి ఆహ్వానించి మాకు పాలుపంచు కునే అవకాశం కల్పించిన బీజేపీ నేతలకు ప్రత్యేకంగా అభి నందనలు. ఎంతో మహోన్నతమైన వ్యక్తిత్వం గల నాయకుడు వాజ్‌పేయి. భారత్‌ను ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసిన వ్యక్తి. దేశంలో జాతీయ రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనపై అత్యంత ఎక్కువగా దృష్టి సారించిన వ్యక్తి. నేడు మన రహదా రులు దుబాయ్, సింగపూర్ తరహాలో ఉండటానికి ఆయన నాడు వేసిన పునాది కారణం. నేడు ఆయన వేసిన బాటలో నడుస్తూ ఆంధ్రప్రదేశ్‌లో లక్ష కోట్లకు పైగా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు చేస్తున్నాం. గతం లో ఎన్డీఏ పాలనలో చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన నేత వాజ్‌పేయి అని తెలిపారు. నేడు నరేంద్ర మోదీ, చంద్ర బాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నాడు వైసీపీ పాలనలో పరిశ్రమలు పారి పోతే.. నేడు కూటమి పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని తెలిపారు.

### రాజధాని గ్రామాల్లో అభివృద్ధి పనులకు..

# వారంలో డీపీఆర్‌లు





- నెలరోజుల్లో పనులు ప్రారంభం
- రాజధాని రైతుల సమస్యలన్నీ పరిష్కారిస్తాం
- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం

అమరావతి (చైతన్యరథం): రాజధానిలో లంక భూముల సమస్య పరిష్కారమయిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీయే కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశ మైంది. భూములిచ్చిన రైతుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్రిసభ్య కమిటీ సమావేశానికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం కేంద్రమంత్రి పెమ్మసాని మీడియాతో మాట్లా డుతూ జరీబు భూముల సమస్యల పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందన్నారు. ఉండవల్లి లేఅవుట్ అభివృద్ధి ప్రారంభమైందని పేర్కొన్నారు. లంక భూముల సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. భూ సమీకరణ చేయని భూముల్లో ప్లాట్లు పొందిన వారి సమస్య పెండింగ్‌లో ఉంది. అక్కడ రైతులతో ఎమ్మెల్యే, మంత్రి మాట్లాడాక భూసేకరణకు వెళతాం. వేరే చోట్ల ప్లాట్లు కావాలని అడిగిన వారికి లాటరీ ద్వారా కేటాయించే చర్యలు తీసుకుంటాం. పెద్ద ప్లాట్లు పొందేవారు కొంత సమయం వేచి ఉండాలి. కమర్షియల్ ప్లాట్లలో వాస్తు ప్రకారం ఉండాలని కొందరు అడిగారు. 7 ఎకరాల మేర ప్లాట్లు మార్చాల్సి ఉంటుంది. 26 గ్రామాల్లో అభివృద్ధి పనుల డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నాం. వారంలో డీపీఆర్ లు సిద్ధం చేసి నెలాఖరులోగా పనులు ప్రారంభిస్తాం. సామాజిక అభివృద్ధిలో భాగంగా కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాలు నిర్మిస్తాం. వీటికి భూమి, నిధులు సమకూరుస్తాం. రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్య పెంచుతామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

**ఆర్ 5 జోన్ పై న్యాయసలహా: మంత్రి నారాయణ**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంపై సమావేశంలో ప్రధానంగా చర్చించామన్నారు. 700 మంది రైతులకు చెందిన 921 ప్లాట్లు ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూమిలో వచ్చాయి. అలాంటి రైతులకు ఫోన్ చేసి వారి అభిప్రాయాలు తీసుకున్నాం. చాలామంది రైతులు ల్యాండ్ అక్విజిషన్ తర్వాత అవే ప్లాట్ లు తీసుకుంటామని చెప్పారు. 37 మంది రైతులు వేరే చోట ప్లాట్ లు కేటాయించమని అడిగారు. జరీబు, గ్రామ కంఠం ప్లాట్ లపై కమిటీ నివేదిక ఆధారంగా 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఇప్పటివరకూ 61,793 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయింది. ఇంకా కేవలం 7628 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఉండవల్లిలో భూమి ఇచ్చిన రైతులకు త్వరలో లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయిస్తాం. ఆర్ 5 జోన్ పై న్యాయసలహా తీసుకుంటున్నామని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం తరువాత గ్రామాల్లో సమావేశాలు పెట్టి సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లపై, గ్రామ అభివృద్ధి ప్లాన్‌లపై చర్చించాలని సమావేశంలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ తెలిపారు. అసైన్డ్ ల్యాండ్ విషయంలో ఉన్న సమస్యలను కూడా న్యాయపరమైన చిక్కులు తొలిగాకే సరిచేస్తామన్నారు.

**పింఛన్లకు చర్యలు**

రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమి లేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పెన్షన్లు పునరుద్ధరించేందుకు దరఖాస్తులు స్వీకరించాలని సీఆర్డీఏ నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రికార్డ్

- 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ
- గత ప్రభుత్వ బకాయిలు పూర్తిగా చెల్లించాం
- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు (చైతన్యరథం): గత ఐదేళ్లలో వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి జగన్‌రెడ్డి రైతును దగా చేశారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. ధాన్యం కొను గోళ్లలో అవకతవకలు సృష్టించి వైసీపీ దళారులదే రాజ్యం అన్నట్లుగా వ్యవస్థలను భ్రష్టు పట్టించారని మండిప డ్డారు. కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు రైతులకు కలుగకుండా దళారుల చేతిలో మోసపో కుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళి కలతో ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, రూ.12,200 కోట్ల విలువతో కొను గోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అలాగే ధాన్యం అమ్మదలిచిన రైతులు 73373-59375 నెంబర్‌కు "హాయ్" అని సందేశం పంపగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వాయిస్ మార్గదర్శకం ద్వారా సేవలపై పూర్తి సమాచారం అందేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించింది. ఒక్కరోజే 1.46లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టిం చింది. ఇప్పటివరకు 3.24లక్షల మంది రైతుల నుంచి 20.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రూ.4,609 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశాం. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోనే నగదు జమయ్యే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రూ.1,674 కోట్లకు పైగా బకాయిలు చెల్లించ కుండా ఎగొట్టాడు. వాటిని కూటమి ప్రభుత్వం చెల్లించింది. గత ఐదేళ్ల పాలనలో రైతుల ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దెబ్బతీసి వంచిన రైతు ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024-25 గణాంకాల ప్రకారం దేశం మొత్తంలో 1.93 కోట్ల టన్నుల పంట ఉత్పత్తితో ఏపీ మొదటి స్థానంలో నిలిచింది.

## దేవాలయ భూముల పరిరక్షణపై దృష్టిపెట్టాలి

- భక్తులకు అసౌకర్యం లేకుండా దర్శన భాగ్యం
- ఎప్పటికప్పుడు ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలి
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశం
- కర్నూలు, నంద్యాల ఆలయాలపై సమీక్ష



కర్నూలు (చైతన్యరథం): కర్నూలు-నంద్యాల జిల్లాల ఆలయాలపై దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం సమీక్షించారు. దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్ లాల్, కమిషనర్ కె.రామచంద్రమోహన్ పాల్గొన్నారు. ఆలయాల భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. దేవదాయ శాఖ భూములు కబ్జా కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆలయాల విశిష్టత, సంప్రదాయాలు కాపాడాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఆలయ ప్రాంగణాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించా రు. దేవదాయ శాఖ ఆస్తుల వివరాలు డిజిటలైజేషన్ చేయాలని ఆదేశం, ఆలయాల అభివృద్ధిలో పారదర్శకత, బాధ్యతాయుత పాలన అవసరమని స్పష్టం చేశారు. స్థానిక సమస్యలపై అధికా రులు ఇచ్చిన వివరాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వైసీపీ నాయకుల భూకబ్జాలు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నిర్వాకం
- ఎస్ఎల్ఎఫ్ నిధుల కేసులో ఆర్పీ రీ ఎంట్రీ
- భూమి విక్రయం పేరుతో నేత మోసం
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి వాసం శెట్టి సుభాష్, ఏపీ సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నక్కా వెంకట రమణ సమస్యను విన్న రిస్తూ తమ తాత కురిమిని యల్లయ్య రెడ్డి (స్వాతంత్ర సమర యోధుడు) పేరుపై గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.473/1, 473/2లో 13 సెంట్ల గ్రామ కంఠం భూమి, తాలూకు ఇల్లు ప్రభుత్వమే ఇచ్చింది. తమ తాత 1990లో మరణించారు. అయితే గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు తన తాత ఇంటిని కూల్చివేసి అక్రమంగా నిర్మాణం చేపట్టి సర్వే నెం.320గా చూపించి భూమిని కబ్జా చేశారు. తాత పేరు మీద ఉన్న 1బి, అడంగల్, ఖాతా నెం.20000301 వంటి పత్రాలతో తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి వెరిఫికేషన్ పూర్తయ్యిందని చలానా రూ.650 చెల్లించినా రశీదు ఇవ్వలేదు. అక్రమంగా నిర్మించిన స్థలాన్ని గ్రామ మాజీ కౌన్సిలర్ కాళ్ళ సత్యనారాయణ ద్వారా ఇతరులకు విక్ర యించారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఎల్ఎల్ఎఫ్ నిధుల దుర్వినియోగం**

విజయనగరం జిల్లా నెల్లిమర్లకు చెందిన సీత గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..గత ప్రభుత్వంలో మాజీ ఆర్పీ బైరెడ్డి గోవిం దమ్మ ఎస్ఎల్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేసి గ్రూప్ డబ్బులు బ్యాంకులకు కట్టలేదు. ఈ ఆరోపణలతో ఆమెను తొలగించి నప్పటికీ జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సిఫారసుతో, పీడీ, సీఎంఎం అధికారులు రూ.2 లక్షల లంచంతో 14-11-2025న మళ్లీ ఆర్పీగా నియమించారు. దీనిపై 17-11-2025న కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు లేవన్నారు. ఈ వ్యవహారంపై విచారణ చేసి, గోవిందమ్మపై చర్యలు తీసుకుని నష్టపోయిన మహిళలకు న్యాయం చేయాలని కోరారు.

**రూ.6 లక్షలు తీసుకుని మోసం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన పుల్లయ్య నాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రావుపాలెం గ్రామానికి చెందిన చెన్నం నాగవేణు వెంకట సత్యనారాయణరెడ్డి అనే వ్యక్తికి భూమి విక్రయం కోసం రూ.6 లక్షల తీసుకొని మోసం చేశాడు. తాము ఇచ్చిన డబ్బుకు అగ్రిమెంట్ రాస్తానని చెప్పి ఇప్పటివరకు రాయలేదు. గత ప్రభుత్వంలో అతను వైసీపీ నాయకుడు కావడంతో బెదిరించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**ధాన్యం డబ్బులు మరొకరి ఖాతాలకు ట్రాన్స్‌ఫర్**

కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన శివరామమూర్తి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ధాన్యం సంబంధిత మొత్తం రూ.1,52,000 తన ప్రమేయం లేకుండానే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి యూనియన్ బ్యాంక్ ఇతర వ్యక్తి ఖాతాలకు తప్పుగా ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. ఈ విషయంలో పెనమలూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. సంబంధిత బ్యాంకులపై అధికారులు విచారణ జరిపి తప్పుగా బదిలీ అయిన ధాన్యం డబ్బులు తన ఖాతాలోకి తిరిగి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

# అప్పులపై బొత్స అసత్యాలు

- **జగన్ చేసిన అప్పులు, పెట్టిన బకాయిలు తీర్చడానికే నేడు అప్పులు**
- **లూటీ కోసం నాడు జగన్ అప్పులు**
- **కూటమి పాలనలో అభివృద్ధి కోసం నేడు అప్పులు**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అప్పులపై వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ అసత్యాలు వల్లె వేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు, పెట్టిన బకాయిలు తీర్చడానికే తమ ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసేందుకు జగన్ ప్రభుత్వం అప్పులు చేస్తే.. అభివృద్ధి, రెట్టింపు సంక్షేమం కోసం నేడు కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తోందని పల్లా తెలిపారు.

జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే రూ.లక్ష కోట్ల వరకు వడ్డీ, అసలు వాయిదాలు చెల్లించాల్సి వచ్చింది. అలాగే గత ప్రభుత్వం రూ.1.40 లక్షల కోట్ల మేర బకాయిలు పెట్టి పోయింది. ఈ బకాయిల్లో కూటమి ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు పైగా తీర్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు మరో రూ.10 వేల కోట్లు మ్యాచింగ్ నిధులు చెల్లించకుండా ఎగనామం పెట్టిపోయారు.

ఈ మ్యాచింగ్ నిధుల్ని చెల్లించి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు జగన్ ప్రభుత్వం రూ.32 వేల కోట్లు బకాయిలు పెట్టి పోగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ.12 వేల కోట్లు చెల్లించింది.



**సంక్షేమంపై రెట్టింపు ఖర్చు**

అంతేగాక సంక్షేమంపై జగన్ కంటే కూటమి ప్రభుత్వం రెట్టింపు ఖర్చు చేస్తోంది. ఇప్పటికే రూ.50 వేల కోట్ల వరకు పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. తల్లికి వందనం జగన్ ఒక బిడ్డకే ఇవ్వగా కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అందరికీ ఇస్తోంది. అన్నదాత సుఖీభవకు రూ.6,300 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం-నదుల అనుసంధానంపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నాం. 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదల చేతికి తాళాలు అందించాం. వచ్చే ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు జరగను న్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్న క్యాంటీన్ల నిర్వహణకు అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నాం. దీపం-2 పథకం ద్వారా మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నాం. దీని కోసం రూ.2,700 కోట్లు వరకు ఖర్చు చేశాం. ఇలా అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని పల్లా వివరించారు.

**నాడు అప్పులు తప్ప అభివృద్ధి శూన్యం**

జగన్ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పు చేసినా.. అభివృద్ధి శూన్యం. సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్ల మేర అవినీతి చేశారు. మద్యం షాపులు కుదువపెట్టి రూ.25 వేల కోట్లు అప్పు చేసి అందులో రూ.3,500 కోట్లు దోచేశారు. ఇలా జగన్ అవినీతి కోసం అప్పులు చేయగా, కూటమి ప్రభుత్వం అభివృద్ధి కోసం అప్పులు చేస్తోంది. జగన్ చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికి, పెట్టి పోయిన బకాయిలు తీర్చడానికే అధిక శాతం అప్పులు చేయాల్సి వచ్చింది. నేడు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడం చూసి ఓర్వలేక, జగన్ చేసిన అప్పుల్ని కప్పి పెట్టుకోవడానికే నేటి అప్పులపై నిత్యం జగన్ ముఠా అసత్యాలు ప్రచారం చేస్తోంది. వైసీపీ అబద్ధాలు నమ్మేటంత అమాయకులు కాదు తెలుగు ప్రజలు. ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పల్లా ఉద్ఘాటించారు.

# ఆంధ్రుల కలల సాకారం.. మన అమరావతి చట్టబద్ధం!

ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని... నవ తరం యువత ఉద్యోగ కల్పవృక్షం మన అమరావతికి మరి కొద్ది రోజుల్లో చట్టబద్ధ హోదా రానుంది. 2014లో కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి మాదిరి విభజించింది. కొత్త రాజధాని ప్రతిపాదన లేకుండానే ఒంటరి వాళ్లను చేసింది. ఆర్థిక గని హైదరాబాద్ తెలంగాణ చేతికి ఇచ్చి..అప్పులు మనకు పంచి పేద రాష్ట్రంగా మార్చారు. తరువాత పరిణామాల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం మనదే కావడంతో తెలుగువారు ఎక్కడికి వెళ్లినా ఆత్మాభిమానం చంపుకొని బతకాల్సిన పరిస్థితి. ఇవన్నీ చంద్రబాబు నాయుడుకి పెద్ద సవాల్‌గా మారాయి. ఒకపక్క ప్రజా సంక్షేమాన్ని చూస్తూనే.. మరోపక్క ఆర్థిక రంగాన్ని గాడిలో పెట్టారు. రాజధాని అమరావతి నిర్మాణం తలపెట్టి ఆంధ్రుల గౌరవం, గర్వం పెంచారు.

**విభజనం చట్టంలో ఏముంది?**

2014 విభజన చట్టంలో పార్ట్ -2లో 5(1) ప్రకారం విభజన తేదీ నుంచి పదేళ్లు మించకుండా తెలంగాణ, ఏపీకి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుందని పేర్కొన్నారు. పార్ట్ -2లో 5(2) ప్రకారం గడువు ముగిసిన తరువాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్.. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటు అవుతుందని విభజన చట్టంలో పేర్కొన్నారు. గడువు ముగిసిన కారణంగా ఇప్పుడు నూతన రాజధానిగా అమరావతి పేరును న్యాయశాఖ పరిశీలించింది. ఈ బిల్లు కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లనుంది. అనంతరం పార్లమెంట్ ఆమోద ముద్ర వేయగానే అధికారికంగా మరి కొద్ది రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడి అమరావతికి చట్టబద్ధత వస్తుంది.

**సాక్షి అసత్య కథనాలు**

అమరావతి గెజిట్ నోటిఫికేషన్ పై సాక్షి మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎప్పటి నుంచి పేర్కొనాలని కేంద్రం.. రాష్ట్రాన్ని ప్రశ్నించింది. జవాబుగా 2024 జూన్ 2 నుంచి రాజధానిగా పేర్కొనాలని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పింది. దానికి సాక్షి పత్రిక "అమరావతి బిల్లు వెనక్కి.. చంద్రబాబుకు కేంద్రం బిగ్ షాక్" అంటు ఎప్పటి లానే అమరావతిపై విషం వెళ్లగక్కింది. అమరావతి అభివృద్ధిపై అడుగడుగునా అడ్డుపడుతూ విషపు రాతలు రాస్తోంది. సీఆర్డీఏకు రుణం ఇవ్వొద్దంటూ కొందరు వైసీపీ నాయకులు ప్రపంచ బ్యాంక్‌కు లేఖలు రాస్తూనే ఉన్నారు. అమరావతిపై వైసీపీ చేస్తోన్న దాడి 175 నియోజక వర్గాల అభివృద్ధిపై చేస్తున్న దాడే. ఏది ఏమైనా రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాజధాని బిల్లు పాస్ అవ్వడం ఖాయం. గెజిట్ నోటిఫికేషన్ అధికారికంగా వచ్చి వైసీపీ నుంచి అమరావతిని కాపాడటం తథ్యం.

చట్టబద్ధత కల్పిస్తే ఏంలాభం

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే.. భవిష్యత్‌లో ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా రాజధాని మార్చడానికి కుదరదు. గత సైకో పాలకుడు మాదిరి మూడు రాజధానులంటూ డ్రామాలు సాగావు. ఒక వేళ రాజధాని మార్చాలంటే పార్లమెంట్‌లో సవరణ చట్టం చేయాలి. అందుకు కేంద్రంలో మద్దతు అవసరం. అమరావతికి చట్టబద్ధ హోదా వస్తే పెట్టుబడిదారులకు నమ్మకం వస్తుంది. అనేక పరిశ్రమలు పెట్టుబడులతో క్యూ కడతాయి. అమరావతి మరో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ లాంటి నగరంగా రూపాంతరం చెందుతుంది.

**అమరావతి ప్రాచీన చరిత్ర**

రైతుల భూముల త్యాగాల మీద నిర్మిస్తున్న అమరావతి ఒకప్పుడు దేవతల నగరంగా విరాజిల్లింది. శాతవాహనుల రాజధాని ధాన్యకటకంగా ఉండేది. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన అమరేశ్వర స్వామి ఆలయం ఉంది. అమరావతి బౌద్ధ మతానికి ఒక ప్రధాన తీర్థస్థలం. గౌతమ బుద్ధుడు ఇక్కడ కాలచక్ర తంత్రాన్ని బోధించాడని వజ్రయాన సంప్రదాయాలు తెలియజేస్తున్నాయి. ఇక్కడి మహాచైత్యం (అమరావతి స్తూపం) దక్షిణ భారతదేశంలో అతిపెద్ద బౌద్ధ స్మారకం. ఇక్కడి శిల్పకళ "అమరావతి శైలి"గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి. 1797లో కల్నల్ కాలిన్ మెకంజీ మొదటిసారిగా అమరావతి స్తూపాన్ని కనుగొన్నారు. 2014 రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి పేరును నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారు. మేధావులు, రాజకీయ ప్రముఖులతో చర్చించి రాష్ట్ర అసెంబ్లీలో అమరావతి పేరును తీర్మానం చేశారు. అన్ని ప్రాంతాల వారికి ఈ ప్రాంతం అందుబాటులో ఉంటుందని భావించి ఇక్కడే నిర్మాణాలు తలపెట్టారు.

**2014 -19 కాలంలో అమరావతి అభివృద్ధి**

2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి పెద్ద పీట వేసింది. అమరావతి అభివృద్ధికి తొలి విడతగా 34 వేల ఎకరాల భూమిని సమీకరించారు. హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం కొన్ని తాత్కాలిక భవనాలు నిర్మించారు. ఉద్యోగుల నివాస భవనాలు, సీడ్ యాక్సెస్ రోడ్డు, విజయవాడ వెస్ట్ బై పాస్ రోడ్డు పనులు మొదలు పెట్టారు. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ఐదేళ్లు ఆంధ్రుల కలలు, ఆశయాలు ముళ్ల పొదల్లో చిక్కుకుపోయాయి.

**2019-24 మధ్య అమరావతి విధ్వంసం**

అంతకుముందు అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి అనుకూలమని ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి.. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారు. మూడు రాజధానుల పేరుతో కొత్త డ్రామాలు ఆడారు. అధికారం అడ్డం పెట్టుకొని భూములు ఇచ్చిన రైతులను వేధించి 400పైగా కేసులు నమోదు చేశారు. మహిళలను పోలీసుల బూటు కాళ్లతో తన్నించి వారి ఇళ్లపై డ్రోన్లు ఎగురవేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో మరో అడుగు ముందుకు వేసి వేశ్యల రాజధానితో పోల్చి ఘోరంగా అవమానించారు. ఐదేళ్లు కనీసం రాజధానిలో ఒక్క ఇటుక పేర్చలేదు సరి కదా.. కొందరు వైసీపీ చెడ్డీ గ్యాంగ్ ఇసుక, ఐరన్, విలువైన కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ దొంగలించారు. ముళ్ల పొదల్లో ఆంధ్రుల కలలను సమాధి చేసి రాక్షస ఆనందం పొందారు.

**కూటమి ప్రభుత్వంలో అమరావతి 2.0**

కూటమి ప్రభుత్వంలో అమరావతి విధ్వంసం నుంచి అభివృద్ధి పథంలోకి అడుగు పెట్టింది. ప్రధాని నరేంద్ర మోదీ సుమారు రూ.58 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రాజధానిలో తొలి పూర్తి స్థాయి శాశ్వత భవనం సీఆర్డీఏ ప్రారంభించారు. రూ.100 కోట్లతో క్వాంటం వ్యాలీ నిర్మాణం జరుగుతుంది. రాజధాని ప్రాంతాన్ని మిగతా రాష్ట్రాలతో కనెక్టివిటీ పెంచడానికి నంబూరు - ఎర్రుబాలెం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్నారు. గ్రేడ్ 1, 2 అధికారులు, గ్రూప్ డి అధికారుల కోసం కొత్త భవనాలు నిర్మించారు. ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం కొత్త నివాస భవనాలు నిర్మించారు. రూ.260 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి రింగ్ రోడ్డు, సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.150 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయం నిర్మించనున్నారు. రూ.260 కోట్లతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ఒకేరోజు 15 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. విశాఖ సీఐఐ వేదికగా రూ.44 వేల కోట్ల పెట్టుబడులు అమరావతికి వచ్చాయి.

ఏ రాష్ట్రమైన లేదా ప్రాంతమైనా అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ స్థిరత్వంతో పాటు కొనసాగింపు అవసరమని అమరావతి విషయంలో స్పష్టంగా అర్థమవుతోంది. 2019 తరువాత టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండిఉంటే అమరావతి నిర్మాణం దాదాపుగా పూర్తయ్యేది. అనేక ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, పరిశ్రమలతో రాజధాని ప్రాంతం పరిఢవిల్లేది. 2019లో ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఎలా సర్వనాశనం చేశారో చూశాం. ఇప్పుడు చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో పెట్టుబడిదారుల చూపు మన రాష్ట్రం వైపు పడింది. 2029లో కూడా ప్రభుత్వం ఇలానే కొనసాగితే అమరావతి ప్రపంచం మెచ్చే నగరంగా మారుతుంది. సైబరాబాద్‌ను తలదన్నేలా ప్రజా రాజధాని నిర్మాణం ఉండనుంది.

**ఎన్. నీలం నాయుడు, ఎనలిస్ట్**
**టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# లింగ వివక్ష నిర్మూలనే నయీ చేతన లక్ష్యం

- మహిళల్లో మౌనం బలహీనత కాకూడదు
- గృహహింస జరిగితే 181కి ఫోన్ చేయాలి
- భద్రత కోసం రాష్ట్రంలో 200 ఆశ్రయాలు
- ఎస్‌హెచ్‌జీ సభ్యులకు నిర్వహణ బాధ్యతలు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- తుళ్లూరులో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం
- పాల్గొన్న హోంమంత్రి అనిత, కొండపల్లి శ్రీనివాస్




గుంటూరు (చైతన్యరథం): మహిళల్లో మౌనం బలహీనత కాకూడదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లింగ సమానత్వ జాతీ య ప్రచార కార్యక్రమం నయీ చేతన 4.0 కార్యక్రమాన్ని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ సౌజన్యంతో తుళ్లూ రులో శనివారం నిర్వహించారు. నయీ చేతన 4.0 కార్యక్రమంలో భాగంగా సీఆర్‌డీఏ స్కిల్ హబ్ భవనంలో జెండర్ రిసోర్స్ సెంటర్ (జీఆర్‌సీ)ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రైవేటు పాఠశాలలో జరిగిన సభను, ప్రదర్శన శాలలను మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. హోంమంత్రి వంగలపూడి అనిత, మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వివక్ష తగ్గించడం నయీ చేతన 4.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలో బాల్య వివాహా లు, గృహ హింస, లింగ వివక్ష వంటి రుగ్మతలు సమాజంలో జరుగుతున్నాయన్నారు. దేశంలో 4.50 లక్షల గృహ హింస కేసు లు నమోదు అయ్యాయని గణాంకాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రతి ముగ్గురిలో ఒక మహిళ వివక్షతకు గురి అవుతు న్నట్లు అంచనా ఉన్నప్పటికీ అన్ని కేసులు నమోదు కావడం లేదని చెప్పారు. ఇందుకు పరువు ప్రతిష్ట కోసం ఆలోచించడం కారణ మని అన్నారు. అందుకే నయీ చేతన కార్యక్రమాన్ని 2021 సంవత్సరంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కార్యక్రమం ఉద్దేశమన్నారు. సురక్షిత ఆశ్రయం కల్పించుటకు రూ.5 లక్షలతో ఆశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆశ్రయం నిర్వహణకు ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. రాష్ట్రంలో 200 కేంద్రాలు మంజూరు చేశామని, వంద కేంద్రాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు, తాతలు పిల్లలలో చైతన్యం తీసుకు రావాలని కోరారు. ఎక్కడ వివక్ష జరిగినా ఇటువంటి కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. గృహ హింస, లింగ వివక్ష జరిగితే 181 నంబరుకు ఫోన్ చేయాలని చెప్పారు. స్వయం సహాయక సంఘా లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని, లింగ వివక్ష మార్పుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై శిక్షణ తీసుకోవాలని, శిక్షణ, మార్కెటింగ్‌కు ఆదుకుంటామని చెప్పారు. మహిళలకు నిలబడే ధైర్యాన్ని - మాట్లాడే స్వరాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

**మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుంది**

హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో రాజధాని ఉండాలని మహిళలు పోరాటం చేశారు. కుటుంబం బాగుండాలంటే మహిళ అండగా ఉండాలి. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది. ప్రతీ రంగంలో మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. లింగ సమానత్వం వంట గది నుంచి ప్రారంభం కావాలి. మహిళా సాధికారతపై ఎన్టీఆర్ అవకాశం కల్పించారని, ఆస్తిలో సమానత్వం, రాజకీయంగా మంచి అవకా శాలు ఇచ్చారన్నారు. భద్రత అవసరమని అందుకు మహిళలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడమే కాకుండా శక్తి యాప్ తీసు కువచ్చారని తెలిపారు. వన్ స్టాప్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మహిళా భద్రత, లింగ సమానత్వంపై అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

**ఎస్‌హెచ్‌జీ గ్రూపుల అభివృద్ధికి రుణాలు**

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 90 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యుల అభివృద్ధికి అనేక కార్యక్ర మాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎటువంటి రుణాలు కావాలన్నా, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జెండర్ ఛాంపియన్‌లు చలివెంద్రి సుగంధి, తురకా శ్యామల తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం జెండర్ ఛాంపియన్‌లను మంత్రులు సత్కరించారు. లింగ సమానత్వం కోసం అవగాహన కల్పిస్తూ లఘు నాటికను సెర్ప్ ద్వారా ప్రదర్శించారు. లింగ సమానత్వంపై అవగాహన కర దీపికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ.సూర్యకుమారి పాల్గొన్నారు.

# విశాఖకు 9 ఐటీ కంపెనీలు సువర్ణ అధ్యాయం

- పెట్టుబడులను చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారు
- పారిశ్రామికవేత్తలను తరిమేయడమే వారి లక్ష్యం
- భూములిస్తే తప్పేంటని కోర్టే అక్షింతలు వేసింది
- సీఎం చంద్రబాబు విజనరీ అయితే..జగన్ ప్రిజనరీ
- అవాకులు, చవాకులు పేలితే ఖబడ్దార్
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ బాబు కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే చూసి ఓర్వలేక అడ్డుకునే ప్రయత్నం వైసీపీ నేతలు చేస్తున్నారని శాసన మండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. ఒకేరోజు విశాఖలో 9 కంపెనీలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, తాత్కాలిక భవనంలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు మొదలు పెట్టడం విశాఖలో నూతన టెక్ యుగానికి పలికిందని హర్షం వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకెళుతుండగా, ఒక్క విశాఖపట్నంలోనే 5 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక జే గ్యాంగ్ మాత్రం దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.

**నాడు యువత చేతుల్లో గంజాయి.. నేడు ల్యాప్‌టాప్‌లు**

"వైసీపీ హయాంలో యువత చేతుల్లో గంజాయి, డ్రగ్స్‌కు బానిసలను చేశారు. నేడు యువత భవిష్యత్తుకు దారులు వేస్తున్న చంద్రబాబు, లోకేష్‌లపై నీచ ఆరోపణలు చేస్తున్నారు. అప్పట్లో యువతను మత్తులో ముంచిన జగన్ పాలనకు, నేడు యువత చేతుల్లో ల్యాప్‌టాప్‌లు పెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కూట మి పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వైసీపీ హయాంలో 'ప్రెసిడెంట్ మెడల్', 'ఆంధ్ర గోల్డ్', 'గవర్నర్ ఛాయిస్', 'బూమ్ బూమ్', 'బ్లాక్ బస్టర్', 'లెజెండ్', 'పవర్ స్టార్ 999', 'సెవెన్ హార్స్', 'స్పెషల్ స్టేటస్', 'బ్యాచులర్ ఛాయిస్', 'ఎంగ్ స్టార్' వంటి లిక్కర్ బ్రాండ్లు తెచ్చిన జగన్, నేడు అభివృద్ధి హబ్‌ల పేర్లు కూడా పలకలేని స్థితిలో ఉన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాను ఒక్కో హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఉమ్మడి విశాఖపట్నం ఐటీ, ఏఐ హబ్‌గా, శ్రీకాకుళం ఫిషరీస్, కోస్టల్ లాజిస్టిక్స్ హబ్‌గా, ఉమ్మడి గోదావరి జిల్లాలను పోర్ట్ బేస్డ్ మెట్రో కెమికల్/ఆక్వా హబ్‌గా, కృష్ణా ఫైనా న్స్, లాజిస్టిక్స్, అగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా, గుంటూరును క్వాంటమ్, డ్రోన్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా, ప్రకాశాన్ని ఫార్మా/కెమికల్ ప్రాసెసింగ్ హబ్‌గా, నెల్లూరును ఈవీ తయారీ/ ఈవీ కంపోనెంట్స్ హబ్‌గా, చిత్తూరును మ్యానుఫ్యాక్చరింగ్, టూరిజం, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్ హబ్‌గా, అనంతపురాన్ని రిన్యూవబుల్ సోలార్ మిషన్ హబ్‌గా, కడపను ఐటీ/ టెక్ స్టార్టప్ హబ్‌గా తయారు చేయడానికి కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు.

**రాష్ట్రాభివృద్ధిపై జగన్ అండ్ కో విష ప్రచారం**

యువత భవిష్యత్తు కోసం విశ్వసనీయత ఉన్న కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించడం తప్పా? చంద్రబాబు క్రెడిబిలిటీ, లోకేష్ దిక్సూచి మీద నమ్మకంతో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, టెక్ మహీంద్ర, నార్వెల్ టెక్నాలజీస్, ఏషియన్ హెల్త్‌కేర్, ఇమాజినిటీ టెక్ సొల్యూషన్స్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్స్ అండ్ టెక్నాలజీస్ వంటి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. శంకు స్థాపనలు కూడా జరిగాయి. కంపెనీలకు భూములు కేటాయించ డంపై అనవసర ఆరోపణలు చేసిన వైసీపీ నేతలకు హైకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. అయినా హైకోర్టు వ్యాఖ్యలను కూడా లెక్కచేయకుండా మాజీ మంత్రులు మాట్లాడటం దురదృష్టకరం. వైజాగ్‌లో ఏదో జరిగిపోతోందని, కంపెనీలకు భూములు ధారా దత్తం చేస్తున్నారనడం అవివేకం. జగన్ హయాంలో రాజ్యసభ, లోక్‌సభ ఎంపీల భూకబ్జాల కోసం కొట్టుకున్న చరిత్ర ప్రజలకు తెలుసు. అప్పట్లో కిడ్నాప్‌లు, అక్రమాలు చేసిన వైసీపీ నేతలు నేడు కబ్జాలపై మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఉత్తరాంధ్రను రావణకాష్టంగా మార్చిన వైసీపీ నాయకులు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదం. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అయితే, జగన్ ఒక ప్రిజనరీ లీడర్. రాష్ట్రాన్ని ఎలా నిర్మించాలో చంద్రబాబుకు తెలుసు, ఎలా విధ్వంసం చేయాలో జగన్‌కు తెలుసు. కూటమి ప్రభుత్వానిది కట్టుడు వ్యవహారం, వైసీపీది కూల్చుడు వ్యవహారం. అవాకులు-చవాకులు పేల్చితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. ఒక సమ్మిట్ ఎలా నిర్వహించాలి, పెట్టుబడిదారులను ఎలా ఆకర్షించాలి, ఎన్ని రోజుల్లో గ్రౌండ్ చేయాలి, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలి అన్న అవగాహన లేని వైసీపీ నాయకులు మాట్లాడడంలో అర్థం లేదని హితవుపలికారు.

# నాలెడ్జ్ ఎకానమీ హబ్

## విశాఖ ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ఇందుకు నిదర్శనం
- 'కాగ్నిజెంట్'తో వేలాదిగా ఉద్యోగావకాశాలు
- జగన్‌రెడ్డి గంజాయి హబ్‌గా మార్చారు
- అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు సహించరు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి (చైతన్యరథం): విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా, ఐటీ-ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న దృఢ సం కల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా సాగుతుందో ఇటీవలి కాలంలో జరుగుతున్న పెట్టుబడి సమీకరణలు స్పష్టంగా నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖలో ప్రారంభించిన 'కాగ్నిజెంట్' ద్వారా వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఆ సంస్థ సీఈఓ ప్రకటించడం రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకులు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించా రు. గత ప్రభుత్వ పాలనలో విశాఖను అభివృద్ధి కేంద్రంగా కాకుండా గంజాయి హబ్‌గా, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ధ్వజమెత్తారు. పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పుకున్నా.. అవి కాగితాలపైనే పరిమితమయ్యాయని, ఫేక్ పెట్టుబడిదార్ల పేరుతో భూముల కేటాయింపుల ప్రయత్నాలు జరిగాయని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయ హాస్యాస్పద చర్యగా మారిందని వ్యాఖ్యానించారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు పరిమితమయ్యారో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణ యాలపై సూచనలు ఇచ్చేందుకు అసెంబ్లీకి రావాలన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని, ప్రతి పెట్టుబడిని ముఖ్య మంత్రి చంద్రబాబు వ్యక్తిగతంగా సమీక్షిస్తూ నమ్మకాన్ని పెంచు తున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుంటే, దానిని అడ్డుకునే ప్రయత్నాలు ప్రజలు సహించరని స్పష్టం చేశారు.

# ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- నిమ్మాడ కాంపు కార్యాలయంలో అర్జీల స్వీకరణ



నిమ్మాడ(చైతన్యరథం): ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్ నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శని వారం ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించి భరోసా కల్పించా రు. సత్వరమే ప్రజల వినతులు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, దీపం-2.0, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి కీలక పథకాలను ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. ఈ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రహదారులు మంజూరు చేయాలని పలువు వినత పత్రం అందించారు. నూతన పింఛన్లు మంజూరు, నూతన నివాసాలు. మంజూరు చేయాలని, ప్రజల నుంచి వినత పత్రాలు అందజే శారు. త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైసీపీకి రిటర్న్ గిఫ్ట్

- మంత్రి సమక్షంలో టీడీపీలోకి కార్పొరేటర్లు
- అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా చేరినట్లు వెల్లడి
- తప్పుచేశామని తలలు పట్టుకుంటున్న వైసీపీ నేతలు
- అవిశ్వాస తీర్మానం వేళ ఫలించిన నారాయణ వ్యూహం



నెల్లూరు(చైతన్యరథం): మంత్రి నారాయణ వ్యూహాలకు ఫ్యాన్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మేయర్‌పై అవిశ్వాసం నేపథ్యంలో సింహపురి రాజకీయం కొత్త మలుపులు తిరుగుతున్నాయి. మంత్రి నారాయణ ఎప్పుడూ అభివృద్ధి అంటూ తిరుగుతారని, రాజకీయం తెలీదు అనుకున్న వైసీపీ పప్పులో కాలు వేసింది. అవిశ్వాస తీర్మానం వేళ అభివృద్ధి మంత్రిగా పేరుగాంచిన నారాయణ మరో కోణం చూపించారు. వ్యూహాత్మక ఎత్తుగడలతో ఫ్యాన్ పార్టీ నేతల ఎత్తులను చిత్తు చేశారు. వైసీపీ అధినేత జగన్ సమక్షంలో కండు వాలు కప్పించుకున్న కార్పొరేటర్లు మరలా టీడీపీ తీర్థం పుచ్చుకు న్నారు. ఇవాళ తాజాగా వైసీపీ నగర అధ్యక్షుడే పార్టీ మారిపోవ డంతో ఆ పార్టీ నాయకులు అయోమయంలో పడిపోయారు. మంత్రి నారాయణ సమక్షంలో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకు న్నారు. ముందుగా 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, అనంతరం 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ పార్టీలో చేరారు. అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీలో చేరానని..తాను వైసీపీలో ఉన్నప్పటికీ మంత్రి నారాయణ అనేక రకాలుగా సహాయం చేశార న్నారు. ఎప్పుడూ పార్టీ మారాలని నన్ను అడగలేదని..నేను స్వచ్ఛం దంగానే వైసీపీ నుంచి టీడీపీలో చేరినట్లు తెలిపారు. మిగిలిన 11 నెలల పదవీ కాలంలో నగర అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో టీడీపీలో చేరినట్లు చెప్పారు. తాను పార్టీ మారడం వెనుక ఎవరి ప్రోద్బలం లేదని వెల్లడించారు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం గెలిచి తిరుతామని తెలిపారు. అనంతరం టీడీపీ అధికార ప్రతిని ధి మాట్లాడుతూ నెల్లూరు మేయర్ స్రవంతి ఎప్పుడూ మేయర్ గా వ్యవహరించలేదన్నారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని మంత్రి నారాయణ చెప్పారు..కార్పొరేటర్లు స్వచ్ఛందంగా పార్టీ మారి నగర అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారని ..వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. వైసీపీ నాయకులు భాష వల్లే 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని..కేవలం అభివృద్ధి కోసమే కార్పొరేటర్లు పార్టీ మారుతున్నారన్నారు. రోజుకో రిటర్న్ గిఫ్ట్ అందుకుంటున్న వైసీపీ నేతలు టీడీపీని అనవసరంగా గెలికి తప్పు చేశామని తలలు పట్టుకుంటున్నారు.

# అలుమ్ని-ఏయూ బలపడితే ఉపాధి అవకాశాలు

- గత ప్రభుత్వంలో వర్సిటీల స్వతంత్రత దెబ్బతింది
- విద్యాసంస్థల్లో రాజకీయాలతో కలుషితం
- ఏయూ సెంటినరీ మీట్‌లో పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏయూ సెంటినరీ అలుమ్ని మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ముగ్గురు విశిష్ట అలుమ్నిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెంది న సీనియర్ అలుమ్నిగా గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సాగునీటి శాఖలో చీఫ్ ఇంజినీర్‌గా సేవలందించిన బి.బ్రహ్మానయ్య, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే, ఎస్‌వీసీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి.విష్ణుకుమార్ రాజును నిర్వాహకులు ఘనంగా సన్మా నించా రు. అనంతరం సభను ఉద్దేశించి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ దేశానికి గొప్ప ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనాధికారులను అందించిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా నిలిచిందన్నారు. ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి వెన్నెముకగా మారిం దని పేర్కొన్నారు. అలుమ్ని-వర్సిటీ అనుబంధం బలపడితే విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానం పెరిగి ఉపాధి అవ కాశాలు విస్తరిస్తాయని తెలిపారు. గత జగన్‌రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయాల స్వతంత్రత దెబ్బతిన్నదని విమర్శించారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రా యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో కూడా రాజకీయాలను ప్రవే శపెట్టి అకడమిక్ వాతావరణాన్ని కలుషితం చేశారని మండిప డ్డారు. విద్యాలయాలు జ్ఞానం, పరిశోధనకు కేంద్రాలుగా ఉండా ల్సి ఉండగా, పార్టీ రాజకీయాల ప్రభావానికి లోనవడం రాష్ట్ర విద్యా ప్రతిష్టకు తీరని నష్టం చేసిందన్నారు. దీనికి భిన్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ విద్యా సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. విద్యను రాజకీయాల నుంచి పూర్తిగా వేరు చేసి అకడమిక్ స్వతంత్రతకు గౌరవం ఇస్తూ విద్య-నైపుణ్య--ఉపాధి అనుసంధానానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో చంద్రబాబు ముం దుకు వెళుతున్నారని ప్రశంసించారు. విశ్వవిద్యాలయాల ప్రతిష్ట ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచే దిశగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయన్నారు. యువత శాస్త్రీయ దృక్పథం, నైతిక విలువ లతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకలు కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా విద్యా విలువల పునరుద్ధరణకు దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజాద్రోహి జగన్‌రెడ్డి

- రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి వెళ్లాడు
- సర్పంచులను బిచ్చగాళ్లుగా చేశాడు
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం
- వడ్లవానిపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పాలకొల్లు(చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం తుడిచిపెట్టుకుపోయి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పులు మిగిల్చిన ప్రజాద్రోహి జగన్‌రెడ్డి అని జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. నేడు ఆర్థికప రమైన ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో ఆర్‌జీఎస్‌ఏ నిధులు 32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులకు, పెచ్చెట్టిపాలెంలో ఓఎన్‌జీసీ నిధులు 15 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం సభలో మంత్రి మాట్లాడారు. దొంగకు తాళాలిస్తే దోచుకుపోయినట్లుగా గత ప్రభుత్వం దోపిడీ, లూటీతో ప్రతి వ్యక్తిపై 2.40 లక్షలు అప్పు మోపగా కూటమి ప్రభుత్వం మాత్రం ఆ భారాన్ని మోస్తూ అప్పును, వడ్డీని చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తుందన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే గోచి గుడ్డ కూడా మిగిలేది కాదన్నారు. జగన్ కేంద్రం నుంచి పంచాయతీలకు ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించాడని మండిపడ్డారు. పంచా యతీలకు నిధులు లేక సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక సర్పంచులు జోలిపట్టుకుని బిక్షాటన చేసేలా చేశాడని ధ్వజమెత్తారు. తాగునీటి అవసరాలకు కనీసం బ్లీచింగ్, ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్పిడులకు అర్ధ రూపాయి ఖర్చు చేయలేద న్నారు. నేడు స్థానిక సంస్థలను బలోపేతం చేసేలా చంద్రబాబు ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీలకు జమ చేస్తున్నా రన్నారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా పంచాయతీల్లో అభివ ృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్వరాజ సాధనకు పంచాయతీరాజ్ పాలనలో వ్యవస్థాగతమైన సంస్కరణలు కూటమి ప్రభు త్వం తీసుకొస్తుందని చెప్పారు. గత ఐదేళ్లు వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుని వ్యవస్థలను నాశనం చేస్తే చంద్రబాబు గాడిలో పెడుతున్నారని తెలిపారు.

# రైతులను మోసగిస్తే చర్యలు తప్పవు

- తక్కువ ధరకు ధాన్యం కొనుగోలుపై ఆగ్రహం
- సమస్యపై స్పందించిన మంత్రి కొలుసు పార్థసారథి
- రూ.1550 చెల్లించేలా చూడాలని సూచనలు



విజయవాడ (చైతన్యరథం): కారకంపాడు గ్రామంలో పర్యటించి న మంత్రి కొలుసు పార్థసారథి అనంతరం విజయవాడకు తిరిగి వెళు తున్న సందర్భంగా కొంతమంది రైతులు తాము ఎదుర్కొంటు న్న సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ రైతులు ధాన్యం రంగు మారిందని చూపిస్తూ రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదని, ప్రైవేట్ వ్యాపారస్తులు రైతుల నుంచి కేవలం రూ.1200కే ధాన్యం కొనుగోలు చేసి తరలిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రి రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదని అక్కడి అధికారులను తీవ్రంగా ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యాపారస్తుల లారీలను ఆపించి విచారణ నిర్వహించారు. ప్రైవేట్ వ్యాపారస్తులు రూ.1500కి కొనుగోలు చేస్తున్నామని చెప్పినప్పటికీ, వాస్తవంగా రైతులకు కేవలం రూ.1200 మాత్రమే చెల్లిస్తున్నట్లు మంత్రి పరిశీలనలో వెల్లడైంది. దీన్నిబట్టి రైతు సేవా కేంద్ర అధికారులు, ప్రైవేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని స్పష్ట మైంది. మంత్రి ఆదేశాల మేరకు ధాన్యం పరీక్షించే మాయిశ్చరైజర్ యంత్రాన్ని తెప్పించి ధాన్యాన్ని పరీక్షించగా, పై పొరలో రంగు మారినప్పటికీ లోపల బియ్యం నాణ్యత బాగానే ఉందని తేలింది. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, డీఎంతో పాటు సంబంధిత ఉన్నతాధి కారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు రూ.1250కి కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా ప్రైవేట్ వ్యాపారస్తులు తప్పనిసరిగా రూ.1550 చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మంత్రి తక్షణ స్పందనతో న్యాయం జరిగిందని రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాకుళం జిల్లాకు అరుదైన గుర్తింపు

**● పొందూరు ఖద్దరుకు లభించిన జీఐ ట్యాగ్..**

**● ఫలించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి**




శ్రీకాకుళం జిల్లాకు అరుదైన గుర్తింపు దక్కింది. ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖద్దరుకు భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్)లభించింది. ఈ మేరకు వాణిజ్య పరిశ్రమల శాఖ పరిధిలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ, పొందూరు ఖాదీకి అధికారిక పత్రాన్ని విడుదల చేసింది. పొందూరు ఖద్దరుకు ఈ గుర్తింపు రావడంతో సిక్కోలు వాసులు ముఖ్యంగా నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుదైన గుర్తింపు కేవలం పొందూరు ఖద్దరుకు మాత్రమే కాదని శ్రీకాకుళం నేత కార్మికుల వారసత్వానికి తగిన గౌరవంగా కొనియాడుతున్నారు. పొందూరు ఖద్దరుకు అరుదైన గుర్తింపు లభించడం ఎంతో గర్వంగా ఉందని అంటున్నారు.

**పొందూరు ఖాదీకి ఐజీ ట్యాగ్**

పొందూరు ఖాదీకి ప్రతిష్టాత్మక భౌగోళిక సూచిక(ఐజీ ట్యాగ్) లభించింది. కొన్ని ప్రాంతాల్లో తయారయ్యే వస్తువులకు ప్రత్యేకత, నాణ్యత ఉంటాయి. ఈ మేరకు 'ది జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ ఆఫ్ గూడ్స్(రిజిస్ట్రేషన్ అండ్ ప్రొటెక్షన్)యాక్ట్ 1999' ప్రకారం వాటిని గుర్తించి మరింత ప్రాధాన్యత ఇస్తారు. ఈ చట్టం ప్రకారం ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతం నుంచి వచ్చే ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు దక్కుతుంది. ఈ క్రమంలో పొందూరు ఖాదీకి ఈ జీఐ ట్యాగ్ లభించింది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించిన, మహాత్మా గాంధీకి ప్రియమైన పొందూరు ఖాదీ ప్రతి నూలు పోగులో తరాల చరిత్రను మోస్తుంది.

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ**

శ్రీకాకుళం ఎంపీ.. ప్రస్తుత కేంద్రపౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్‌నాయుడు పొందూరు ఖాదీకి జీఐ ట్యాగ్ తీసుకువచ్చేందుకు కృషి చేశారు. శ్రీకాకుళం ఎంపీగా 2020లో జాతీయ చేనేత దినోత్సవం సందరరేగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను జీఐ ట్యాగ్ ఇవ్వాలని అభ్యర్థించారు. అంతేకాదు పొందూరు ఖాదీ గొప్పతనాన్ని వివరించారు. అయితే రామ్మోహన్ నాయుడు కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రిగా ఉండటంతో ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

**శ్రీకాకుళం వాసిగా గర్విస్తున్నా: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

పొందూరు ఖాదీకి ప్రతిషా'త్మక భౌగోళిక సూచిక (జీఐ ట్యాగ్) లభించడం పట్ల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఒక శ్రీకాకుళం వాసిగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు.

# ఐటీకి ఊటీగా విశాఖ... విశ్వనగరంగా మారే దిశగా అడుగులు

**● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ, ఐటీ రంగానికి స్వర్గధామంగా విశాఖ ఎదుగుతోందని, ఐటీకి ఊటీగా విశాఖను తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతో దేశ విదేశాలకు చెందిన దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖ వైపు ఆకర్షితమవుతున్నాయని పేర్కొన్నారు. నిన్న ఒక్కరోజే తొమ్మిది ఐటీ సంస్థలకు శంకుస్థాపనలు జరగడం విశాఖ అభివ ృద్ధికి నిదర్శనమని చెప్పారు. ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు స్వయంగా శంకుస్థాపన చేయడం విశేషమని అన్నారు. ఈ ఐటీ సంస్థల స్థాపనతో విశాఖతో పాటు ఉత్తరాంధ్ర యువతకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయని నజీర్ తెలిపారు. వచ్చే మార్చి నెలలో గూగుల్ డేటా సెంటర్‌కు కూడా శంకుస్థాపన జరగనుందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వంలో విశాఖ ఐటీ హబ్‌గా, డేటా సెంటర్లకు కేంద్రంగా మారడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో జరుగుతున్న వేగవంతమైన అభివ ృద్ధిని చూసి కొంతమంది ఓర్వలేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖను గంజాయికి హబ్‌గా మార్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం విశాఖను ఐటీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఐటీ రంగంలో విశాఖ మొదటి స్థానంలో నిలవబోతుందని, ఉత్తరాంధ్ర అంటే సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని పేర్కొన్నారు. విశాఖ విశ్వనగరంగా మారే దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకుల మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సంతృప్తి చేందేలా వైద్య సేవలు



నిమ్మాడ (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి సిబ్బంది నాణ్యమైన, మానవీయ వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇటీవల ప్రభుత్వం నూతన సూపరింటెండెంట్‌గా డా. లుకలాపు ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన డా. ప్రసన్నకుమార్ శనివారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, రోగులు మరియు ఆసుపత్రికి వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలు సంత ృప్తి చెందేలా, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగే విధంగా వైద్య సేవలు అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# సంక్రాంతి వేళ రైల్వేశాఖ గుడ్ న్యూస్... 33 స్పెషల్ ట్రైన్స్

**● ప్రకటించిన దక్షిణమధ్య రైల్వే... జనవరి 4వ తేది నుంచి అందుబాటులోకి సర్వీసులు**



అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల ప్రజలు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఎంతో సంబరంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్ని అంటుతాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలలో ప్రతీ ఒక్కరూ పాల్గొంటారు. దేశ విదేశాలలో ఉన్నా సరే ఈ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఇంటికి క్యూ కడతారు. అందుకే సంక్రాంతికి నెల రోజుల ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఉండేవారు అయితే ఇప్పటికే అన్ని ట్రైన్స్‌లో టికెట్లు బుక్ చేసేసుకున్నారు. దీంతో సంక్రాంతికి టికెట్ దొరకడం కష్టంగా మారింది. మరోవైపు ఆర్టీసీ బస్సులలోనూ సేమ్ సీన్. ఇలాంటి సందరరేలో పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే తాజాగా మరో గుడ్ న్యూస్ చెప్పింది. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు ప్రకటించింది.

**డిసెంబర్ 14 నుంచి రిజర్వేషన్లు ప్రారంభం**

సంక్రాంతి సందర్భంగా 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు, అలాగే ఇతర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లలో 1ాజ, 2ాజ, 3ాజ, స్లీపర్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి అని పేర్కొంది. ఈ రైళ్లకు ముందస్తు రిజర్వేషన్లు 2025 డిసెంబర్ 14వ తేదీ (ఆదివారం) ఉదయం 08.00 గంటల నుండి ప్రారంభమవుతాయని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది.

# పాఠశాల విద్యార్థులకు తీపికబురు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

**●2026-27 విద్యా సంవత్సరం కోసం సర్వేపల్లి రాధా కృషన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి జీవో విడుదల**

**●విద్యార్థి మిత్ర కిట్లకు రూ.830.4 కోట్లు మంజూరు**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు తీపికబురు చెప్పింది. విద్యార్థుల కిట్ల సరఫరాకు నిధులు మంజూరు చేసింది. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించే కిట్ల కోసం రూ.830.04 కోట్లు మంజూరు చేసింది. 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరం కోసం సర్వేపల్లి రాధా కృషన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసేందుకు ఈ నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరోవైపు కిట్ల సేకరణ పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వం సైతం రూ.157.20 కోట్ల నిధులను అందించనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పథకం కింద విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులను ఒకేసారి అందించనుంది.



**విద్యార్థి మిత్ర కిట్లకు రూ.830.04 కోట్ల మంజూరు**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సర్వేపల్లి రాధాకృషన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తెరుచుకునే రోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృషన్ విద్యార్థి మిత్ర" కిట్లను అందించేందుకు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈమేరకు కిట్ల పంపిణీ కోసం మొత్తం రూ.830.04 కోట్లు నిధుల విడుదల మంజూరు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భారీ నిధుల కేటాయింపుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన కిట్లను అందించడానికి మార్గం సుగమమైంది. సర్వేపల్లి రాధా కృషన్ విద్యార్థి మిత్ర కిట్‌లో విద్యార్థులకు అవసరమైన అనేక వస్తువులు ఉంటాయి. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించి, విద్యార్థులను చదువుపై మరింత ద ృష్టి సారించేలా ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ కిట్లను ఉచితంగా అందజేస్తోంది.

**కేంద్రం నిధులు రూ.157.20 కోట్లు**

ఈ ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర నిధులతో పాటు కిట్ల సేకరణ, పంపిణీకి అవసరమయ్యే నిధులలో రూ. 157.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం కూడా సమకూర్చనుంది. కిట్ల సరఫరాలో నాణ్యత, పారదర్శకతను పాటించేందుకు గాను టెండర్ల ప్రక్రియ ద్వారా సరఫరాదారులు, పంపిణీ దారులను నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత



మంగళగిరి ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 16న కానిస్టేబుల్ ఉద్యోగాలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం కానుంది. సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. శనివారం సభా ఏర్పాట్లను హోంమంత్రి అనిత.. డీఐజీ ఏసుబాబు, ఎస్పీ వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేశ్ బాబులతో కలిసి పరిశీలించారు. అభ్యర్థులు వారి కుటుంబాలతో కలిసి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె చెప్పారు.

## భజరంగ్ జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

◆ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆహ్వానాన్ని మన్నించి వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఎమ్మెల్యే భజరంగ్ జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. భజరంగ్ జ్యూట్ మిల్లు యాజమాన్యం 04.07.2015న లాకౌట్ ప్రకటించిందని, లాకౌట్ అనంతరం రాజీనామా దాఖలు చేసిన ప్రతి కార్మికుడికి రూ.40,000 చెల్లించేందుకు యాజమాన్యంతో ఒప్పందం కుదిరినప్పటికీ, కేవలం 200 మంది ఉద్యోగులకు మాత్రమే ఆ మొత్తాన్ని చెల్లించి, మిగిలిన సుమారు 800 మంది కార్మికులకు ఇప్పటికీ హామీ ఇచ్చిన రూ.40,000 చెల్లించలేదని వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఈ అంశాన్ని గుంటూరు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్‌కు కూడా తెలియజేయగా, యాజమాన్యం పరిష్కారానికి ముందుకు రావడం లేదని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకువచ్చారు.

## కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుంది

◆ఎన్టీఆర్ స్టేడియంలో... ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు.... గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు కరచాలనం అందిస్తూ పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే, పలు క్రీడల్లో స్వయంగా పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... చదువులో, ఆటోలో నిత్యం విద్యార్థులను ప్రోత్సహించే ఉపాధ్యాయులు, నేడు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల్లో క్రీడల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, క్రీడల్లో పాల్గొనడం కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ వికాసం , మానసిక ప్రశాంతత కలగడంతో పాటు అనేక రుగ్మతలు దూరమవుతాయన్నారు. ఈ విషయాలను ఉపాధ్యాయులు బాల్యంలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ రంగాల్లో నిత్యం ఒత్తిడిలో ఉండేవారు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆటవిడుపు కలుగుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే రాము గుడివాడలో క్రీడల అభ్యున్నతికి తాను అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని తమ్మినేని రేవతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మంజూరైన రూ.81,000ల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్వయంగా శుక్రవారం లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి యోగ క్షేమాలు విచారించి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... అనారోగ్యం, ప్రమాదాలు వంటి అనుకోని పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వస్తున్న ఈచెక్‌లు ఎంతో ఊరట కలిగిస్తాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్‌కి లబ్ధిదారుల కుటుంబాలు మరియు నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## పేదల ప్రాణాలను నిలబెడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్: చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): సీఎం సహాయ నిధి ద్వారా 8.89తో 1260 మంది పేద కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం ప్రణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు వీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం జివి ఆంజనేయులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 32 మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 32.98 లక్షలు ఆర్థిక సహాయ నిధి చెక్కులు, 6 ఎల్‌వోసిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ ఇది ఒక వరమని, వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 నెలల కూటమి పాలనలో వినుకొండ నియోజకవర్గంలోని 1260 మంది పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబునాయుడు 8.89 కోట్లు సీఎం సహాయ నిధులు అందించి ఆదుకోటం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి సహాయని చెప్పారు పంపిణీ విషయంలో జగన్ ప్రభుత్వం అలసత్వం ఉండేదని ఐదేళ్లలో నాడు కేవలం 500 కూడా సహాయనిది చెక్కులు ఇవ్వలేదని, 18 నెలల్లోనే 1260 మంది పేదలకు సీఎం సహాయ నిధులు చెక్కులు అందజేయటం సంతోషకరమన్నారు. ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకునే పేదవాళ్లు ఇబ్బంది పడకూడదని సీఎం చంద్రబాబు నాయుడు ఆలస్యం చేయకుండా సీఎం సహాయ నిధులు విడుదల చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్దాల వైరాన్ని పరిష్కరించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

◆ గ్రామస్థుల సహకారంతో సమస్యకు చెక్



పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని బాల యేసు నగర్ కాలనీలో కొంత ప్రభుత్వ భూమి (కమ్యూనిటీ స్థలం) ఉంది. ఇదే భూమిలో ఈద్గా సైతం ఉంది. దీంతో ఆ స్థలం తమదేనంటూ బాల యేసు నగర్ కాలనీ (S.C-మాదిగ) వాసులకు మరియు స్థానిక ముస్లిమ్స్ మధ్య వివాదం నడుస్తోంది. ఈ వివాదాలు పై కొన్నేళ్ల క్రితం పోలీసులు కేసులు నమోదు చేయటం కూడా జరిగింది. అప్పటినుంచి ఈ వివాదం పరిష్కారానికి నోచుకోలేదు. ఈ వివాదాన్ని అడ్డుపెట్టుకొని గ్రామంలో గొడవలు చోటుచేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. 2019 ఎన్నికల ప్రచార సమయంలో ఈ సమస్యను పరిష్కరించాలని కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దృష్టికి ఇరుమతాల నాయకులు సమస్యను తీసుకురాగ ఎన్నికలు అనంతరం సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హామీని నెరవేర్చలనే సదుద్దేశంతో ఎన్నికల అనంతరం నరేంద్రకుమార్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో ఇరువర్గాల వారితో చర్చించి సమస్య ఓపికగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇరువర్గాల వారితో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఈదుగాకు కేటాయించిన స్థలంతో పాటు కొంత స్థలాన్ని మైనార్టీ సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు 8 సెంట్ల స్థలాన్ని ఇచ్చేందుకు ఎస్సీ మాదిగ సోదరులను ఒప్పించి ఇరు వర్గాల వారు అంగీకరించే విధంగా చేశారు. ఇరువర్గాల అంగీకారంతో పంచాయతీలో తీర్మానం ఆమోదీపచేయెంచి తీర్మాన కాపీని స్థానిక తహసీల్దార్‌కి పంపారు. పంచాయతీ తీర్మానంపై తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో అధికారికంగా స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు కాపీని శనివారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ కుమార్ సమక్షంలో ఇరువర్గాల వారికి అందచేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల వారు దశబ్దాల కాలంగా నెలకొన్న వివాదానికి పరిష్కారం చూపిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్సీ సోదరులు, ముస్లిమ్స్ సోదరులు, ప్రభుత్వ అధికారాలు పాల్గొన్నారు.

## అజ్మీర్ ఉరుసు ఉత్సవాలకు ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు... వెల్లడించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి



అజ్మీర్ ఉరుసు ఉత్సవాలకు వెళ్లేందుకు గాను ఈ నెల 21వ తేదీన మచిలీపట్నం నుంచి అజ్మీర్‌కు ప్రత్యేక ట్రైన్‌ను వేసినట్లు ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరే ఈ స్పెషల్ ట్రైన్ 23వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు అజ్మీర్ చేరుకుంటుందన్నారు. 28వ తేదీ అజ్మీర్ నుంచి బయలుదేరి 30వ తేదీ ఉదయం 9.30గంటలకు తిరిగి మచిలీపట్నం చేరుకుంటుందని చెప్పారు.

# ఇరిగేషన్ నిధులను జలగలా పీల్చిన గజదొంగ కాకాణి

## మాజీ మంత్రితోపాటూ అవినీతిపరులను వదిలేది లేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి హెచ్చరిక



ఇరిగేషన్ పనులను కాకాణి గోవర్ధన్ రెడ్డి దోపిడీకి వనరుగా మార్చుకున్నాడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. ఒక్క షట్టర్ల మార్పు పేరుతోనే రూ.9 కోట్లకు పైగా దోపిడీ జరిగిందన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే దోపిడీకి తెరలేపారన్నారు. బండేపల్లి కాలువపై ఆ ఏడాది డిసెంబర్ లో ఓ షట్టర్ మరమ్మతు పేరుతో రూ.19 లక్షలు డ్రా చేశారన్నారు. అదే షట్టర్ పై ఏడాది గడవక ముందే మరో రూ.9 లక్షలు బిల్లు చేసుకున్నారన్నారన్నారు. రెండు సార్లు బిల్లులు చేసుకున్నా ఒక్కసారి కూడా షట్టర్ మార్చిన పాపాన పోలేదన్నారు. అదే బండేపల్లి కాలువకు రెండు వైపులా ట్రెంచ్ కొట్టినట్టు రూ.2 కోట్లు జేబుల్లో వేసుకున్నారు. కనీసం సవిటికాలువ తవ్వినట్టు కూడా ఆనవాళ్లు లేవు పనులు చేయకపోయినా ఇప్పుడు బిల్లులు పొందే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సమక్షంలో పనులు జరిగాయో, లేదో ఆరా తీయమని అధికారులకు సూచిస్తున్నా పని జరిగివుంటే నిరభ్యంతరంగా బిల్లులు చెల్లించేయండి. అదే చేయని పనులకు బిల్లులు చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు. క్రాస్ రెగ్యులేటర్ల వద్ద ఇసుక బస్తాలు వేసుకుని గతంలో రైతులు కాపాలా కాస్తూ నీటిని మళ్ళించుకునేవారన్నారు. 2019కి ముందు రైతులకు ఇబ్బంది లేకుండా క్రాస్ రెగ్యులేటర్ల వద్ద షట్టర్ నిర్మాణ పనులను నాణ్యతతో చేశామన్నారు. ఒక్కో క్రాస్ రెగ్యులేటర్ కు రూ.10 లక్షల చొప్పున ఖర్చు పెట్టామన్నారు. ఎలాంటి పనులు చేయకుండా ఆ క్రాస్ రెగ్యులేటర్లకు కూడా రెండు మూడు సార్లు షట్టర్లు మార్చినట్టు లెక్కలు చూపించి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. రైతులకు తీరని అన్యాయం చేసిన శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీని కూడా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రతి పనిపై విచారణ జరుగుతుంది. దోపిడీకి పాల్పడిన వారి విషయంలో తాడో పేడో తేల్చుకుంటామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.150 కోట్ల దోపిడీ జరిగిందన్నారు. 2023లో ప్యాకేజీల పేరుతో పనులు చేయకుండానే రూ.18.50 కోట్లు తినేందుకు స్కెచ్ వేశారనాన్నరు. పనులు జరగకుండా ఒక్క రూపాయి బిల్లులు చెల్లించినా సంబంధిత అధికారులదే బాధ్యత అని పేర్కొన్నారు. ప్యాకేజీ పనులను సీఈ తిరస్కరించినా ఎన్నికలకు ముందు హడావుడిగా చెల్లించే ప్రయత్నం చేసిన ఎస్ఈ ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారన్నారు. దుర్మార్గాలు చేసిన వారు ఎక్కడ ఉన్నా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జీతాలతో పాటు పర్సంటేజీలు తీసుకుంటూ అసలు పనులే చేయకపోయినా దుర్మార్గంగా బిల్లులు చేస్తారా అని ప్రశ్నించారు. అన్నదాతకు అన్యాయం చేసిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు. ఐదు ప్యాకేజీల పేరుతో బిల్లులు చేసుకునే ప్రయత్నం చేసిన వారు కూడా ఫలితం అనుభవించాల్సిందేనన్నారు. రైతుల కోసం ఏ ఇరిగేషన్ పనిచేశారో గ్రామాల్లోకి వచ్చి చూపాలని కాకాణి గోవర్ధన్ రెడ్డికి సవాల్ విసురుతున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల్ని పిలిచి ఫలానా పని చేశామని చూపించాలనాన్నరు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో నాణ్యతతో చేసినా పనులకు కూడా బిల్లులు రాకుండా వైసీపీ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నాడన్నారు. పనులు చేసిన వారు న్యాయపోరాటం చేసి ఏడేళ్ల తర్వాత బిల్లులు పొందుతున్నారని వెల్లడించారు. రైతుల కోసం పనులు చేసిన వారు అప్పులకు వడ్డీ కట్టి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు మాత్రం పనులు చేయకుండానే మెక్కేశారని దుయ్యబట్టారు.

# ప్రజా దర్బార్‌లో సమస్యలకు సత్వరం పరిష్కారమే లక్ష్యం

## ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు వెల్లడి



ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలులో శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి నుండి నేరుగా వినతులు స్వీకరించారు. ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శనివారం శాసనసభ్యుడు దామచర్ల నివాసం నందు ప్రజా ధర్బార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనేచ చర్చలకు ఉపక్రమించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు.

# అక్రమాల జమానా కాకాణి ఖజానా

## కనుపూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు

సర్వేపల్లి, (చైతన్యరథం): కాకాణి అండ్ బ్యాచ్ అవినీతిపై కనుపూరు కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు ధ్వజమెత్తారు. బండేపల్లి కాలువకు మనుబోలు మండల పరిధిలో 13 క్రాస్ రెగ్యులేటర్లు ఉన్నాయి 2019కి ముందే టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రాస్ రెగ్యులేటర్లకు షట్టర్లు బిగించామన్నారు. ఇసుక బస్తాలు, మనుషులతో పని లేకుండానే చెరువులకు నీళ్లు పారేలా ఏర్పాటు చేశామన్నారు. వైసీపీ అధికారం వెలగబెట్టిన 2019-24 మధ్య ఒక్కో క్రాస్ రెగ్యులేటర్ షట్టర్లు, స్లూయిజ్ ల పేరిట మూడు సార్లు బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. కాకాణి అండ్ బ్యాచ్ దోపిడీపై అప్పట్లో అధికారులకు చెప్పినా స్పందించని పరిస్థితి ఇప్పుడు ఎఫ్.డీ.ఆర్ నిధులొస్తుంటే అవాకులు, చెవాకులు పేలడం సిగ్గుచేటు మతిభ్రమించిన తరహాలో మాట్లాడుతున్న గోవర్ధన్ రెడ్డి వ్యవహారాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.



# సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యుడు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి నుండి నేరుగా వినతులు స్వీకరించారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని గ్రామాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి అర్జీ రూపంలో తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రెవిన్యూ, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివ ృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందుల పై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు.




# సమస్యల్లేవు.. అందుకే మాట్లాడ లేదు!

## కావలి శాసనసభ్యుడు కృష్ణారెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశానికి కావలి శాసనసభ్యుడు కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివ ృద్ధి ప్రదాతగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రక ృతి కూడా ప్రభుత్వానికి అనుకూలంగా మారి, నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడంతో పాటు ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా సక్రమంగా చేస్తున్నందున అంతా ఆనందంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన కావలి ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి, మళ్లీ డీపీఆర్‌లు సిద్ధం చేయించి, కలికి యానాది రెడ్డి విగ్రహం నుంచి ముసునూరు వరకు 4.5 కిలోమీటర్ల పొడవునా సిక్స్ లైన్ రోడ్డుగా ఆధునీకరణకు రూ.35 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పనులకు సహకరించిన ఆర్, బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికృతజ్ఞతలు తెలియజేశారు.



# సచివాలయం, రైతు సేవా కేంద్ర భవనాలు ప్రారంభం



### శాసనసభ్యుడు సభ్యుడు ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం, మడకశిర మండలం, నీలకంఠపురం, అగళి మండలం రామనపల్లి, గ్రామం, మడకశిర మండలం గంగులవాయిపాళ్యం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలు రైతు సేవా కేంద్ర భవనాలను స్థానిక శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యులు రాజు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించేందుకు అవసరమైన విధంగా సచివాలయ భవనాలను అధునాతన సౌకర్యాలతో ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. గత వైసీపీ పాలనలో ప్రజా సంక్షేమం, సదుపాయాలను గాలికొదిలేశారు. కూటమి పాలనలో ప్రజా సంక్షేమం, సౌకర్యాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా తక్షణమే గ్రామంలో అందుబాటులో ఉన్న సచివాలయం వద్దకు వెళ్లి పరిష్కరించుకోవచ్చు. అదేవిధంగా రైతులకు ఏ కష్టం వచ్చినా వారి సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తెచ్చేందుకు అనువుగా రైతు సేవా కేంద్రాలను ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. రైతులు పండించిన పంటలను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తోంది. ఈ సదుపాయాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం

### కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడి

కదిరి, (చైతన్యరథం): గాండ్లపెంట మండలం చామలగొంది గ్రామ పంచాయతీ బయిరెడ్డి పల్లి గ్రామంలో కందికుంట వెంకటప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని. ప్రతి వినతిని పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, వాటికి త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను స్పష్టంగా సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా నా ప్రధాన బాధ్యత. ఆ దిశగానే నిరంతరం పనిచేస్తూ ముందుకు సాగుతానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడించారు.

# మార్కాపురంలో 2కే రన్ విజయవంతం



మార్కాపురం, (చైతన్యరథం): (చైతన్యరథం): మార్కాపురం జిల్లా యువత ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌కు యువత, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ సెంటర్ నుండి దోర్నాల బస్టాండు మీదుగా రథం బజార్ అమ్మవారి శాల, గడియార స్తంభం సెంటర్ కంభం బస్టాండ్ కోర్ట్ సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి విచ్చేశారు. అసాంతం ముందుండి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దయవల్ల మార్కాపురం జిల్లా సిద్ధించిందని దానికి ఈ ప్రాంత ప్రజలు అందరూ ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇప్పటికే మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ నియోజకవర్గంలో స్థాపించామని ప్రత్యక్షంగా మూడు వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని 30 వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకువస్తామని ప్రాంతం భవిష్యత్తులో బాగా అభివ ృద్ధి చెందుతుందని అన్నారు.



**కడపలో నిర్వహించిన సుపరిపాలన యాత్ర బహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కేంద్ర మంత్రి భూపతి రాజు, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి బీటెక్ రవి, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి తదితరులు**

# విశాఖలో కొత్త టెక్ యుగం

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): విశాఖలో ప్రారం మైన కొత్త టెక్ యుగం విశాఖపట్నానికి ప్రపంచ టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ రాక రాష్ట్ర అభివ ృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఎలాంటి స్థాయిలో అమలవుతోందో దీనితో మరోసారి తేటతెల్లమైందని. శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతూనే, తాత్కాలిక క్యాంపస్లో కార్యకలాపాలు ప్రారంభించడం కాగ్నిజెంట్ కంపెనీకి ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆయన తెలిపారు మొత్తం 15 వందల కోట్ల భారీ పెట్టుబడిని ప్రకటించిన ఈ సంస్థ, ఇప్పటికీ తాత్కాలిక క్యాంపస్లో వెయ్యి మంది యువతకు ఉపాధి కల్పిస్తోందని 8 వేల ఉద్యోగావకాశాలు ఈ సంస్థ ఇవ్వనుందని. క ృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ ద ృష్టి పెట్టడం వల్ల విశాఖలో కొత్త టెక్ యుగానికి నాంది పలుకుతోందని. ఈ పెట్టుబడి అత్యున్నత ఉద్యోగాలు తీసుకురావడమే కాకుండా, విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం చేస్తూ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టబోతుందని ఆయన తెలిపారు ఇది కేవలం భూమిపై పెట్టుబడి కాదని అవకాశాలపై పెట్టుబడి, ఈ క్యాంపస్లోని ప్రతి సీటు ఒక ఉద్యోగం, ఒక ఆశ, మన యువత భవిష్యత్తుకు ఒక కొత్త దారిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# పరకామణి నుంచి ఆశీర్వచనాల కండువాల దాకా అంతా అవినీతిమయం

### టీటీడీలో వైసీపీ మూకల దాష్టీకంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధ్వజం

అనంతపురం, (చైతన్యరథం): మెడికల్ కళాశాలలు తెచ్చామని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు.. వారి ప్రభుత్వ హయాంలో ఎందుకు పూర్తి చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 20 మంది లబ్ధిదారులకు 23 లక్షల 87 వేల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్బన్ నియోజకవర్గానికి నాలుగు కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారన్నారు. 349మందికి సాయం అందిందన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని ఒక బాలుడికి క్యాన్సర్ వస్తే 18 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు చెబితే మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని బెంగళూరులోని ఆసుపత్రి వారితో మాట్లాడారన్నారు. 12 లక్షల రూపాయలు ఎల్.ఓ.సి ద్వారా సాయం చేశారన్నారు.



ఇవాళ ఆ బాలునికి ఆపరేషన్ జరుగుతోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలు జీర్ణించుకోలేక మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ అంటూ గ్రామాలకు తెరలేపారన్నారు. వైసిపి హయాంలోని మెడికల్ కళాశాల వచ్చి ఉంటే... వారు ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. వచ్చిన మెడికల్ సీట్లు వెనక్కు వెళ్లిపోతాయన్న ఉద్దేశంతో పిపిపి మోడల్లో తాము నిర్మాణాలు చేపడుతుంటే దాన్ని భూతద్దంలో చూపిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కోటి సంతకాలు అంటూ కొందర్ని బెదిరించి మరికొన్ని చోట్ల వైసిపి కార్యకర్తలే పదేపదే సంతకాలు చేసుకున్నారన్నారు. దాన్ని ఏదో విజయవంతమైనట్టుగా చెప్పుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఒక పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగిస్తూ సర్వనాశనం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. జగన్ వ్యవస్థల్ని సర్వనాశనం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిన్నింటినీ మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం కాదని.. అభివ ృద్ధి చేసే ప్రభుత్వం అన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో 20 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని, 20 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక పరిశ్రమమైన వచ్చిందా ఒక ఉద్యోగమైనా ఇచ్చారా అని నిలదీశారు. పైగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సీఎం పర్యటనలు సాగేవన్నారు. గతంలో సమోసాలకు, టీలకే కోట్ల రూపాయలు బిల్లులు చేసుకున్నారన్నారు. పరకామణి వద్ద నుంచి అన్నిచోట్ల కుంభకోణాలకు తెరలేపారన్నారు. లడ్డూలు కల్తీ చేయడమే కాకుండా చివరికి ఆశీర్వచనాల కండువాల్లో కూడా 50 కోట్లు దోచేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు.

# తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం



## పార్టీ శ్రేణులను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా ఆయన అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్‌ను ఓడించగలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివ ృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివ ృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా క ృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

### ప్రజాస్వామ్య స్ఫూర్తి : శశిథరూర్

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలా సార్లు ప్రశ్నించానని, వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేత ృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు.

# పేరు మార్చితే ప్రజలకు ప్రయోజనమేంటి?

## ఉపాధి హామీపై కేంద్రాన్ని నిలదీసిన ప్రియాంకా గాంధీ



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్గార్ యోజనగా పేరు మారుస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేంటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరేమీ ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించి, పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏంటో తనకు అర్థం కావట్లేదన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చితే, దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేరు మార్చాల్సి వస్తుందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్ గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

# ఆకతాయి అబ్బాయికి అరదండాలే గుణపాఠం



## హిట్ రన్ నిందితుడికి బెయిల్ నిరాకరించిన సుప్రీం

ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్అండ్‌రన్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్ అండ్ రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# మూడో ఏటే పిల్లలను బడిలో చేర్చాలి

## తల్లిదండ్రులకు ఎంపీ సుధామూర్తి పిలుపు



చిన్నపిల్లలున్న తల్లిదండ్రులకు రాజ్యసభ ఎంపీ సుధామూర్తి కొన్ని సూచనలు చేశారు. ప్రీ ప్రైమరీ విద్యపై తల్లిదండ్రులు, ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. "చిన్న వయసులోనే బ్రష్ చేసుకోవడం, స్వయంగా బ్రేక్ ఫాస్ట్ చేయడం వంటివి నేర్పించాలి. పాఠశాలకు వెళ్లే అలవాటు త్వరగా ప్రారంభం కావాలి. ఇదంతా చదువు ఒత్తిడి పెంచడం కోసం కాదు. వారికంటూ ఒక దినచర్య ప్రారంభమవుతుంది. క్రమశిక్షణ అలవాటవుతుంది. చిన్నారి జీవితంలో ఈ ప్రారంభరోజులే.. నేర్చుకోవడం, ఆలోచనా శక్తి, ఈ ప్రపంచంతో మమేకమవడం వంటి వాటిని తీర్చిదిద్దుతాయి. చిన్న వయసులో నేర్చుకున్న ఈ అలవాట్లు తర్వాత శాశ్వతంగా ఉండిపోతాయి" అని ఆమె సూచనలు చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రస్తుతం ఆరు నుంచి 14 సంవత్సరాల వయసు వారికే ప్రభుత్వం ఉచితవిద్య అందించాల్సి ఉంటుంది. మూడు నుంచి ఆరేళ్ల మధ్య వయసున్న పిల్లలకు కూడా ఈ హక్కు ఉండాలని ఆమె పార్లమెంట్ వేదికగా కోరారు. ఆ సమయంలోనే ఆమె చేసిన సూచనలు వైరల్ అవుతున్నాయి. "పిల్లలు మన భవిష్యత్తు, వారు ఉదయించే సూర్యుడివంటివారు. ఈ ప్రారంభవిద్య వారి జీవితానికి ఉపయోగపడుతుంది" అని ఆమె మాట్లాడారు. మూడేళ్ల నుంచే అది అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకు తగ్గట్టుగా రాజ్యాంగంలో సవరణ తీసుకురావాలని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనకు గల కారణాన్ని వివరించారు. పిల్లల మెదడులో 85 శాతం ఎదుగుదల ఆరేళ్లకు ముందే జరుగుతుందని, అందుకే ఈ వయసు కీలకమన్నారు.

# సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలే భారత్ బలం



## దాయాది పాకిస్థాన్‌కు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరిక

మాటలతో యుద్ధాలు గెలవలేమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పాకిస్థాన్‌కు చురకలు అంటించారు. స్పష్టమైన చర్యలతో మాత్రమే విజయం సాధ్యమని యువ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శనివారం హైదరాబాద్ దుండిగల్లోని ఎయిర్ఫోర్స్ కాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్లో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర్ణయాలను అమలు చేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామంటూ ఆ దేశం ప్రకటనలు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే సీడీఎస్ నుంచి స్పందన వచ్చింది. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరచూ అభద్రత. ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని దాయాదికి కౌంటర్ ఇచ్చారు. "అదే సమయంలో మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు భారత్ బలం. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయి" అని చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే దేశ సేవకు తమ పిల్లల్ని అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందింది. విధిలో నిర్లక్ష్యం పనికిరాదు. ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవి. కానీ ఇప్పుడు సాంకేతికతదే కీలకపాత్ర. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడూ అలర్ట్ ఉండాలి" అని సూచనలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత బలగాలు గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026

వచ్చే ఏడాది భారత్లో ఇండియా–ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026 జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఫ్రాన్స్లో జరిగిన ఏఐ– యాక్షన్ సమిట్ ప్రధాని మోదీ దీన్ని ప్రకటించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిర్వహిస్తున్న తొలి ఏఐ సదస్సు కావడం విశేషం. ఇదిలాఉండగా.. ఏఐ పురోగతికి అవసరమైన సిలికాన్ సప్లయ్ చైన్ కోసం అమెరికా విదేశాంగశాఖ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇందులో జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయెల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు భాగంగా ఉన్నాయి. అయితే, ఇందులో భారత్‌కు చోటు దక్కకపోవడం గమనార్హం. దీన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. హైటెక్ సరఫరా గొలుసులపై చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా దీన్ని ఏర్పాటుచేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఇటీవల మోదీ–ట్రంప్ సంబంధాల్లో వచ్చిన అపార్థాల నేపథ్యంలో భారత్కు ఇందులో చోటు దక్కదని తాము భావించామని, ఈవిషయం తమను ఆశ్చర్యపరచలేదని ఎద్దేవా చేశారు. ఈ బృందంలో భాగమై ఉంటే.. అది మనకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని అభిప్రాయపడ్డారు.

# ఉత్తరాది విలవిల





ఉత్తరాదిలో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోంది. గాలి నాణ్యతా సూచీ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోంది. శనివారం తెల్లవారుజామున నోయిడా ఎక్స్‌ప్రెస్వేపై పొగమంచు దట్టంగా కమ్ముకోవడంతో పదుల సంఖ్యలో వాహనాలు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనదారులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. హైవే పై భారీగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలంలోని దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్య సమస్య తీవ్రమవడంతో గాలిలో కాలుష్య కారక సూక్ష్మ ధూళికణాల స్థాయులు పెరుగుతున్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. దీంతో ఢిల్లీ అంతటా కాలుష్య నియంత్రణ చర్యలను మరింత కఠినతరం చేస్తున్నట్లు వాయునాణ్యత నిర్వహణ కమిషన్ ప్రకటించింది. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ప్రమాదకర స్థాయుల్లో క్షీణిస్తుండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్‌ను అమల్లోకి తెస్తున్నట్లు తెలిపింది. ఇందులోని ఆంక్షల్లో అనవసర నిర్మాణాలు, కూల్చివేత కార్యకలాపాలపై పూర్తి నిషేధం ఉంటుంది. దిల్లీ, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, నోయిడా మొదలైన ప్రాంతాల్లో ముఖ్యమైన వస్తువులను రవాణా చేసే వాహనాలు మినహా దిల్లీ బయట నమోదు చేసుకున్న అన్ని పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం, రైల్వే, మెట్రో, విమానాశ్రయాలు, రక్షణ రంగాలకు సంబంధించిన నిర్మాణాలు మినహా ఇతర నిర్మాణాలపై నిషేధ అమల్లో ఉంటుంది.

# మారువేషంలో నార్వేకు రహస్యంగా మచాడో

వెనెజువెలా విపక్ష నేత, కొరీనా మచాడో అజ్ఞాతం వీడి ఇటీవల బయట కనిపించిన సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మక నోబెల్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరు కాకున్నప్పటికీ, నార్వేలోని ఓ హోటల్ వద్ద ప్రత్యక్షమై అభిమానులతో సహా అందర్నీ ఆశ్చర్య పరిచారు. దీంతో వెనెజువెలా నుంచి ఆమె ఎలా వచ్చారనే విషయం చర్చనీయాంశమైంది. అయితే, ఆమెను తరలించేందుకు అమెరికాకు చెందిన మాజీ సైనిక నిపుణులు రహస్య ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడైంది. వేషం మార్చి, పడవల్లో ఓ ప్రాంతానికి తీసుకెళ్లి.. అక్కడ నుంచి తరలించినట్లు తెలిసింది. వెనెజువెలాలో నిషేధాన్ని ఎదుర్కొంటున్న మచాడో... బయటకు వస్తే అధికారులు అరెస్టు చేస్తారనే భయంతో అజ్ఞాతంలోనే ఉంటున్నారు. అయితే, నోబెల్ శాంతి బహుమతి పొందిన ఆమె.. దాన్ని ఎలాగైనా స్వీకరించాలని నిశ్చయించుకున్నారు. అందు కోసం నార్వే వెళ్లాలనుకున్నారు. ఇందుకు సాయం కోసం అమెరికా మాజీ సైనికాధికారుల నేతృత్వంలో నడుస్తున్న గ్రే బుల్ రెస్క్యూ ఫౌండేషన్ సంప్రదించారు. ఆ సంస్థ చీఫ్ బ్రెయాన్ స్టెర్న్ బందుదు అంగీకరించి కార్యాచరణ రూపొందించారు. 'ఆపరేషన్ గోల్డెన్ డైనమైట్ చేపట్టి విజయవంతంగా ఆమెను గమ్యానికి చేర్చారు. డైనమైట్‌ను కనుగొన్న అల్ఫ్రెడ్ నోబెల్‌కు గుర్తుగా ఆపరేషన్‌కు ఈ పేరును ఎంచుకున్నట్లు బ్రయాన్ స్టెర్న్ చెప్పారు.

- వెనెజువెలా నుంచి చేరుకున్న నోబెల్ అవార్డు గ్రహీత
- గ్రే బుల్ రెస్క్యూ ఫౌండేషన్ ఆపరేషన్ గోల్డెన్ డైనమైట్



**సముద్ర మార్గాన్ని ఎంచుకుని సక్సెస్**

వెనెజువెలా రాజధాని కారకస్ నుంచి విదేశాలకు తీసుకెళ్లేందుదు సముద్ర మార్గాన్ని ఎంచుకున్న బ్రెయాన్ బృందం. చేపల పడవలను ఉపయోగించింది. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో ఆ సమయంలో పది మీటర్ల మేర అలలు ఎగిసిపడుతున్నాయి. తీవ్ర చలి, పూర్తి చీకటిలోనే ప్రయాణం. కమ్యూనికేషన్ల కోసం స్టార్లింక్ వినియోగించారు. అత్యంత భయానక వాతావరణంలో ప్రయాణం కొనసాగింది. రెండు పడవలను మార్చి కరేబియన్ తీరానికి చేర్చినట్లు తెలిసింది. మచాడోను గుర్తుపట్టకుండా ఉంచేందుకు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతాదళాల తనిఖీలు, అరెస్టు నుంచి తప్పించేందుకు ఆమె వేషం మార్చారు. విగ్గు ధరించారు. ఆయా చెక్‌పోస్టుల్లో డిజిటల్ ఆనవాళ్లు దొరక్కుండా జాగ్రత్త పడ్డారు. ఫోన్ ద్వారా ఆమెను ట్రేస్ చేయకుండా చర్యలు తీసుకున్నారు. సురక్షిత ప్రాంతానికి చేరుకున్న అనంతరం ప్రత్యేక విమానంలో గమ్యానికి చేర్చారు. మొత్తంగా నార్వేకు తరలించేందుకు దాదాపు మూడు రోజుల సమయం పట్టినట్లు సమాచారం.

**సాయం చేసిన వారికీ తెలియకుండా...**

కారకస్ నుంచి మచాడోను బయటకు తీసుకెళ్లేందుకు ఇదే మొదటి ప్రయత్నం కాదని, గతంలోనూ ప్రయత్నాలు జరిగినట్లు తెలిసింది. నార్వేకు తరలించేందుకు మూడో బృందం బ్రియాన్ స్టెర్న్ డిసెంబర్ ప్రారంభంలో సంప్రదించగా.. ఆయన పలు మార్గాలను అన్వేషించారు. చివరకు సముద్ర మార్గాన్ని ఎంచుకున్నారు. కారకస్ భద్రతా దళాల కంట పడకుండా ఉండేందుకు ఇదే ఉత్తమ మార్గమని భావించామని స్టెర్న్ వెల్లడించారు. కొన్ని సార్లు అనధికార ఆపరేషన్లు చేపడతామని, ఇందుకు సాయం చేసిన స్థానికుల వివరాలు బయటకు రాకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.



## పారాచూట్‌తో ఆకాశం నుంచి జంపింగ్..

## చివరకు విమానం తోకకు చిక్కి..

మెల్బోర్న్: ఆస్ట్రేలియాలోని క్వీన్లాండ్ రాష్ట్రం టల్లీ విమానాశ్రయ పరిధిలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఆకాశంలో 15,000 అడుగుల ఎత్తు నుంచి దూకేందుకు ఓ స్కైడైవరు సిద్ధపడగా.. అతడి పారాచూట్ విమానం వెనుక తోక భాగంలో చిక్కుకుపోయింది. దీంతో అంతెత్తున చాలాసేపు గాల్లోనే వేలాడాల్సి వచ్చింది. రెండు నెలల కిందట జరిగిన ఈ ఘటన దృశ్యాలు ఆస్ట్రేలియా అధికారులు గురువారం విడుదల చేయగా వైరల్ అవుతున్నాయి. ఆకాశంలో విమానం నిర్ణీత ఎత్తుకు చేరుకున్నాక 16 మంది స్కైడైవర్లు అందరూ కలిసి 16 వే ఫార్మేషన్ జంపు చేయాలని భావించారు. 17వ వ్యక్తి విమానం ఓపెన్ డోరు వద్ద నిలబడి ఆ దృశ్యాలను రికార్డు చేసేలా ప్లాన్ చేసుకున్నారు. మిగతావారంతా అనుకున్న విధంగా కిందికి దూకారు. అడ్రియన్ ఫెర్గుసన్ పారాచూట్ మాత్రం విమానం తోకకు చిక్కుకుపోయింది. చాలా సేపు గాలిలో వేలాడాక తన దగ్గరున్న వంపు కత్తితో చిరిగిన రిజర్వ్ పారాచూట్ను కత్తిరించుకొని, ప్రధాన పారాచూట్ సాయంతో ఫెర్గుసన్ కిందికి దూకాడు. కాళ్లకు స్వల్ప గాయాలతో అతడు బయటపడ్డాడు. విమాన పైలట్ తోపాటు మిగతా 16 మంది పారాచూటర్లు కూడా క్షేమంగా కిందికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో 'మేడే' కాల్ చేసిన పైలట్ అవసరమైతే ఎమర్జెన్సీ పారాచూట్ ధరించేందుకు సిద్ధపడ్డారు. విమానంపై నియంత్రణ ఉన్నందున ఆ అవసరం లేదని బ్రిస్బేన్ ఎయిర్ ట్రాఫిక్ అధికారులు చెప్పడంతో టల్లీలో విమానాన్ని సురక్షితంగా కిందికి దించారు. ఒళ్లు గగుర్పాటు కలిగించే ఈ వీడియోతోపాటు ఘటనకు సంబంధించిన దర్యాప్తు నివేదికను ఆస్ట్రేలియన్ ట్రాన్స్‌పోర్ట్ సేఫ్టీ బ్యూరో విడుదల చేసింది.

# హసీనా ప్రత్యర్థిపై కాల్పులు

బంగ్లాదేశ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజాగా షాకింగ్ ఘటన వెలుగు చూసింది. మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రత్యర్థి ఉస్మాన్ హాదీపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి పారిపోయారు. శుక్రవారం బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈ దారుణం జరిగింది. బంగ్లాదేశ్‌లో వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనాకు చెందిన ఆవామీ లీగ్ పార్టీ ప్రత్యర్థి, ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ బిజయ్‌నగర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనపై కాల్పులు జరిగాయి. గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి కాల్పులు జరిపి పారిపోయారు. తలలోకి తూటా దూసుకుపోవడంతో తీవ్రగాయాల పాలైన హాదీని వెంటనే ఢాకా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి డైరెక్టర్ తెలిపారు. అతడి తలలోని బుల్లెట్‌ను ఇంకా తొలగించాల్సి ఉందని అన్నారు. షేక్ హసీనా పార్టీని పూర్తిగా తొలగించాలంటూ హాదీ ఉద్యమిస్తున్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక ఈ ఘటనపై ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ యూనస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ ఇలాంటి ఘటనలు అసలే మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నిందితులను వెంటనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. వేగంగా దర్యాప్తు చేసి నిందితులందరినీ పట్టుకోవాలని పోలీసులకు తేల్చి చెప్పారు. గతేడాది జూలై, ఆగస్టు నెలల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో నిరసన వెల్లువ తరువాత ప్రధాని షేక్ హసీనా సారథ్యంలోని ప్రభుత్వం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఇంక్విలాబ్ మంచ్ ఏర్పాటైంది. సంప్రదాయవాద పార్టీగా పేరున్న ఇంక్విలాబ్ మంచ్.. ఆవామీ లీగ్‌కు దేశంలో ఉనికే లేకుండా చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఆపద్ధర్మ ప్రభుత్వం ఆవామీ లీగ్ ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధాజ్ఞలు కూడా జారీ చేసింది.





# సుంకాల విధింపుపై మెక్సికోతో భారత్ చర్చలు!

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై మెక్సికో ఏకపక్షంగా 50 శాతం సుంకం విధించడంతో కలకలం రేగుతోంది. ఈ విషయంలో మెక్సికోతో చర్చిస్తున్నామని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇరు దేశాలకు ప్రయోజనకరమైన పరిష్కారం కోసం భారత్ మెక్సికోతో చర్చలు ప్రారంభించింది. అయితే, తమ దేశ ఎగుమతిదార్ల పరిరక్షణ కోసం తగు చర్యలు తీసుకునే హక్కు కూడా తమకు ఉందని భారత వర్గాలు పేర్కొన్నాయి. భారత వాణిజ్య శాఖ మెక్సికో ఆర్థిక శాఖతో చర్చిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌తో పాటు చైనా, దక్షిణకొరియా, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా తదితర దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై మెక్సికో ఏకంగా 50 శాతం సుంకం విధించేందుకు సిద్ధమైంది. భారత్‌తో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం ఏదీ మెక్సికోకు లేకపోవడంతో ఈ తరహా సుంకాలు విధించడం సాధ్యమైందని పరిశీలకులు చెబుతున్నారు. తక్కువ ధరకు వచ్చే దిగుమతుల నుంచి దేశీయ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఈ సుంకాలు విధిస్తున్నట్టు మెక్సికో ప్రభుత్వం చెప్పింది. అయితే, మెక్సికో, కెనడాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై అమెరికా త్వరలో సమీక్ష జరపనున్న నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్‌ను మంచి చేసుకునేందుకు మెక్సికో అధ్యక్షురాలు ఈ తరహా సుంకాలు విధించినట్టు పరిశీలకులు చెబుతున్నారు. ఇక మెక్సికో విధించిన సుంకాలు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి.

# ట్రంప్‌నకు బిగ్‌షాక్..50 శాతం సుంకాలకు వ్యతిరేకంగా తీర్మానం

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ఒకరకంగా కక్ష గట్టారు. భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీ సంఖ్యలో టారీఫ్‌లు వేస్తూ ఉన్నారు. భారత్‌పై ప్రస్తుతం 50 శాతం టారీఫ్‌లు కొనసాగుతున్నాయి. ఈ టారీఫ్‌ల కారణంగా భారత్ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతూ ఉంది. కేవలం భారత్ మాత్రమే కాదు అమెరికాపై కూడా టారీఫ్‌ల ప్రభావం పడుతోంది. అయినా ట్రంప్ మారటం లేదు. ఈ సారి ఏకంగా అమెరికా దిగుమతి చేసుకుంటున్న బియ్యాన్ని ఆయన టార్గెట్ చేశారు. స్థానిక రైతులకు మేలు చేయటం కోసం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న బియ్యంపై భారీ మొత్తంలో టారీఫ్‌లు విధించాలని ట్రంప్ డిసైడ్ అయ్యారు.

**50 శాతం టారీఫ్‌లకు వ్యతిరేకంగా తీర్మానం..**

డొనాల్డ్ ట్రంప్‌కు బిగ్ షాక్ తగిలింది. భారత్‌పై విధించిన 50 శాతం టారీఫ్‌లను రద్దు చేయాలంటూ ముగ్గురు ప్రజా ప్రతినిధులు అమెరికా ప్రతినిధుల సభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. శుక్రవారం డెబోరా రాస్, మార్క్ వీసే, రాజా క్రిష్ణమూర్తిలు అధ్యక్షుడు ట్రంప్ జాతీయ అత్యవసర ప్రకటనను రద్దు చేసే లక్ష్యంతో ఆ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ట్రంప్ చర్యలు చట్ట విరుద్ధమని ఆ ముగ్గురు సభ్యులు పేర్కొన్నారు. 2025, ఆగస్టు 27వ తేదీన ట్రంప్ ప్రభుత్వం అదనంగా 25 శాతం టారీఫ్‌లు వేసిన సంగతి తెలిసిందే. డెబోరా రాస్, మార్క్ వీసే, రాజా క్రిష్ణమూర్తిలు ఈ అదనపు 25 శాతం టారీఫ్‌లను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిని పలువురు సమర్థించినట్లు తెలుస్తుంది. మొత్తానికి ఈ తీర్మానం ట్రంప్‌నకు బిగ్‌షాకే ఇచ్చింది.



**అది నిజంగా సిగ్గుచేటు..**

భారత్, చైనా వంటి దేశాల నుంచి వచ్చి అమెరికాలోని అత్యుత్తమ కాలేజీల్లో చదువుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులను తిరిగి స్వదేశాలకు వెళ్లనివ్వటం సిగ్గుచేటని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అలాంటి విద్యార్థులకు అమెరికన్ కంపెనీలు ఉద్యోగాలిచ్చి అమెరికాకే సేవలందించేలా చర్యలు తీసుకోవాలని అమెరికాలోని టాప్ కంపెనీల సీఈఓలకు సూచించారు. పలు కంపెనీల సీఈవోలతో బుధవారం ఆయన అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

# మెస్సీ మ్యానియా..!



# భారత్‌లో మొదలైన గోట్ పర్యటన

- కోల్‌కతా, హైదరాబాద్‌ల్లో అభిమానుల సందడి
- కోల్‌కతాలో 70 అడుగుల విగ్రహం ఆవిష్కరణ
- మ్యాచ్ ఆడకపోవటంపై అభిమానుల ఆగ్రహం
- సాల్ట్‌లేక్ స్టేడియంలో విధ్వంసం
- హైదరాబాద్‌లో సాఫీగా కార్యక్రమాలు
- ఉత్సాహంగా మీట్ అండ్ గ్రీట్
- ఉప్పల్ స్టేడియంలో అలరించిన ఎగ్జిబిషన్ మ్యాచ్



భారత ఫుల్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న క్షణం రానే వచ్చేసింది. అందరి అభిమాన ఆటగాడు, అర్జెంటీనా ఫుల్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటన (గోట్-జీవోఏటీ-పర్యటన) మొదలైంది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక తన జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్‌తో కలిసి ప్రత్యేక విమానంలో పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు చేరుకున్న మెస్సీని చూడడానికి అభిమానులు వేల సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. అర్జెంటీనా జెండాలను పట్టుకుని 'మెస్స్.. మెస్సీ... మెస్సీ...' అంటూ నినాదాలు చేస్తూ ఘనస్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి మెస్సీ తమ బృందంతో కలిసి కోల్‌కతా లోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌కు చేరుకుని బస చేశారు. శనివారం ఉదయం కోల్‌కతా లేక్ టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ 'బాద్ షా' షారుక్ ఖాన్‌తో కలిసి వర్చువల్‌గా ఆవిష్కరించారు. భద్రతా కారణాల వల్ల మెస్సీ అక్కడికి వెళ్లలేకపోయారు. భారత దేశంలో, కోల్‌కతాలో పర్యటించడం ఆనందంగా ఉందని మెస్సీ అన్నారు.

**విగ్రహంపై మెస్సీ సంతోషం..**

తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతృప్తిగా ఉన్నారు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశామని సుజిత్ బోస్ అన్నారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది.

**అభిమానుల ఆగ్రహం.. ఉద్రిక్తత**

మెస్సీ శనివారం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో నిర్వహించిన ఈవెంట్లో పాల్గొన్నారు. అయితే అక్కడ తలెత్తిన నిర్వహణ వైఫల్యం ఉద్రిక్తతకు దారితీసింది. మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొంటారని నిర్వాహకులు తొలుత ప్రచారం చేశారు. దీంతో ఆయన ఆట చూసేందుకు వేల సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. ఎన్నో ఏళ్ల తర్వాత భారత్‌లో మెస్సీ పర్యటిస్తుండటం.. ఇటీవలే ఫిఫా ప్రపంచ కప్ సొంతం చేసుకోవడంతో ఆయన ఆటను చూసేందుకు అభిమానులు తహతహలాడారు. ఆయన కోసం గంటలు గంటలుగా ఎదురు చూశారు. కానీ మెస్సీ అలా వచ్చి.. ఇలా స్టేడియం నుంచి వెళ్లిపోవడాన్ని అభిమానులు తట్టుకోలేకపోయారు.

రాజకీయ నేతలు, ఫుట్‌బాల్ మాజీ క్రీడాకారులు, కోచ్‌లు, ఇతర సభ్యులు ఆయన్ను చుట్టుముట్టడంతో స్టాండ్స్ నుంచి ఈ సాకర్ దిగ్గజాన్ని చూసే అవకాశం అభిమానులకు లభించలేదు. ఆయన చుట్టూ ఉన్నవారిని దూరం జరిపే ప్రయత్నాలు జరిగినప్పటికీ అవికూడా ఫలించలేదు.. ఈ గందరగోళ పరిస్థితుల వల్ల ముందుగా నిర్ణయించిన రెండు ఈవెంట్లను కూడా నిర్వహించలేకపోయారు. భద్రతా కారణాల దృష్ట్యా 10 నిమిషాల్లోనే ఆయనను నిర్వాహకులు స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు.

దీంతో అభిమానులు తీవ్ర అసంతృప్తికి లోనై నిరసనకు దిగారు. స్టేడియంలో పట్టుమని 10 నిమిషాలు కూడా ఉండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాచ్ ఆడుతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని నిరసన తెలిపారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. స్టేడియంలో రచ్చ రచ్చ చేశారు. అక్కడ ఏర్పాటుచేసిన టెంట్లు, ఇతర తాత్కాలిక నిర్మాణాలను ధ్వంసం చేశారు. అక్కడి భద్రతా సిబ్బంది వారిని నియంత్రించలేకపోవడంతో గంటపాటు ఈ గందరగోళం కొనసాగింది.దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి.

**విచారణకు సీఎం మమత ఆదేశం**

ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా మెస్సీకి, అభిమానులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే విచారణ ఆదేశించారు. ఈ ఘటనపై జస్టిస్ ఆషిమ్ కుమార్ అధ్యక్షతన విచారణ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. దర్యాప్తు అనంతరం నిర్వహణ వైఫల్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామని వివరించారు. ఇలా ఉంటే మెస్సీ ఈవెంట్ ఆర్గనైజర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ నిర్వాహకుడి పేరు శతద్రు దత్తా అని వెల్లడించారు. 'శతద్రు దత్తా ఇనిషియేటివ్' కింద మెస్సీ ఈవెంట్ టికెట్లు అతడు విక్రయించాడని పేర్కొన్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రధాన నిర్వాహకుడిని అరెస్టు చేశాం. టికెట్ డబ్బులు తిరిగి ఇస్తామని నిర్వాహకులు చెప్తున్నారు. అది ఎలా చేస్తారో పరిశీలిస్తామని పోలీసు ఉన్నతాధికారి మీడియాకు వెల్లడించారు.

## మెస్సీ టీమ్‌పై రేవంత్ జట్టు విజయం

కోల్‌కతా నుంచి హైదరాబాద్ చేరుకున్న మెస్సీకి శంషాబాద్ విమానాశ్రయం వద్ద అభిమానులు ఘనస్వాగతం పలికారు. మెస్సీ ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెసుకు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మెస్సీ బృందం ఉప్పల్ స్టేడియానికి చేరుకుని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. కోల్‌కతాలో ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు బందోబస్తు పెంచారు.

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సీ, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సీ.. ఫుట్బాల్ కిక్ చేసి గిఫ్ట్ ఇచ్చారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో మెస్సీ ఆడిన అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి ఆర్ఆర్ టీమ్ విజయం సాధించింది. సింగరేణి ఆర్ఆం టీమ్‌కి మెస్సీ ట్రోఫీ అందజేయగా, అపర్ణ మెస్సీ టీమ్‌కి సీఎం రేవంత్ ట్రోఫీ ప్రదానం చేశారు. అంతకు ముందు పిల్లలతో ఫుట్‌బాల్ ఆడిన మెస్సీ.. వారికి కొన్ని కిటుకులు నేర్పాడు. ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ ప్రోగ్రాం అందరినీ అలరించింది.

**మీట్ అండ్ గ్రీట్**

తొలుత శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్న లియోనెల్ మెస్సీ అక్కడ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్సీని కలిసేందుకు 250 మందికి అనుమతి ఇచ్చిరు. మీట్ అండ్ గ్రీట్ ఫొటో సెషన్‌లో మెస్సీ పాల్గొన్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్ దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫలక్ నుమా ప్యాలెస్ మీట్ అండ్ గ్రీట్ అనంతరం మెస్సీ బృందం ఉప్పల్ స్టేడియానికి చేరుకుంది.

## ఇండియాకు కోహ్లి.. మెస్సీని కలిసేందుకేనా?



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి శనివారం ముంబయికి చేరుకున్నాడు. తన సతీమణి, బాలీవుడ్ నటి అనుష్క శర్మతో కలిసి స్వదేశానికి వచ్చాడు. ఇటీవల సఫారీలతో మూడు వన్డేల సిరీస్‌లో ఆడిన అనంతరం విరాట్ లండన్ వెళ్లాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే కోహ్లి ఫ్యామిలీతో కలిసి ముంబయికి చేరుకోవడంతో ఫ్యాన్స్ రకరకాల ఊహగానాలు చేస్తున్నారు. భారత పర్యటనలో ఉన్న అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని కలవడానికే కోహ్లి దంపతులు స్వదేశానికి వచ్చినట్లు ఫ్యాన్స్ అభిప్రాయపడు తున్నారు. గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా మెస్సీ మూడు రోజులు భారత్‌లో పర్యటిస్తాడు. ఈ నెల 14న ముంబయిలో మెస్సీని కోహ్లి దంపతులు కలిసే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఆ వార్తల్లో నిజం లేదు..

భారత్‌లో ఐసీసీ టోర్నీలకు సంబంధించి మీడియా హక్కుల ఒప్పందం నుంచి జియో హాట్‌స్టార్ సంస్థ తప్పుకుందని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), జియో హాట్‌స్టార్ స్పందించాయి. ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశాయి. నాలుగేళ్ల కాలానికి కుదిరిన భారత మీడియా హక్కుల ఒప్పందం ఇంకా పూర్తిస్థాయిలో అమల్లోనే ఉందని రెండు సంస్థలు స్పష్టం చేశాయి. జియో హాట్‌స్టార్ ఈ ఒప్పందం నుంచి తప్పుకుంటోందన్న ప్రచారాన్ని ఖండించాయి. ఐసీసీ-జియోహాట్‌స్టార్ మధ్య ఉన్న మీడియా హక్కుల ఒప్పందం పూర్తి స్థాయిలో అమల్లో ఉంది. జియో హాట్‌స్టార్ భారత్‌లో ఐసీసీ అధికారిక ప్రసార భాగస్వామిగానే కొనసాగుతోంది. ఈ ఒప్పందం గురించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని రెండు సంస్థలు అధికారికంగా ప్రకటనలో వెల్లడించాయి.

**కట్టుబడి ఉన్నాం..**

సుమారు 3 బిలియన్ డాలర్ల విలువైన ఈ ఒప్పందాన్ని ఆత్మస్ఫూర్తితో పాటిస్తామని జియో హాట్‌స్టార్ పేర్కొంది. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఎలాంటి అంతరాయం లేకుండా, అత్యుత్తమ ప్రమాణాలతో ప్రసారం చేసేందుకు రెండు సంస్థలు కట్టుబడి ఉన్నాయని వెల్లడించింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 సహా రాబోయే టోర్నమెంట్ల ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని తెలిపాయి. వీక్షకులు, ప్రకటనదారులు, పరిశ్రమ భాగస్వాములపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశాయి. దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వాములుగా ఐసీసీ-జియో హాట్‌స్టార్ తరచూ సంప్రదింపులు కొనసాగిస్తూ, క్రికెట్ అభివృద్ధికి కలిసి పనిచేస్తున్నాయని సంబంధిత అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాఉంటూ జియో హాట్‌స్టార్‌కు భారీ ఆర్థిక నష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలోనే ఈ రకమైన ప్రచారం జరిగిందని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇరు సంస్థలు స్పష్టత ఇవ్వడంతో గందరగోళానికి తెరపడింది.




## తొలిరోజు వసూళ్లలో
# అదరగొట్టిన అఖండ-2

భారీ అంచనాల మధ్య విడుదలైన అఖండ -2 మొదటి రోజు వసూళ్లలో అదరగొట్టింది. వారం వాయిదా తర్వాత ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ 2: తాండవం' థియేటర్లలో దద్దరిల్లుతోంది. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందిన అఖండ -2 మొదటి రోజు వసూళ్లపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో ఫస్ట్‌డే కలెక్షన్స్‌ను నిర్మాణసంస్థ అధికారికంగా వెల్లడించింది. ప్రీమియర్స్‌తో కలిపి రూ. 59.5 కోట్లు వసూలుచేసినట్లు తెలిపింది. ఈ మేరకు పోస్టర్ విడుదల చేసింది. బాలకృష్ణ కెరీర్‌లోనే మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన తొలి చిత్రం ఇదేనని పేర్కొన్నారు. సంయుక్త మీనన్ కథనాయికగా నటించిన ఈ చిత్రంలో హర్షాలీ మల్హోత్రా కీలక పాత్ర పోషించారు. థమన్ సంగీతం అందించారు. కథ విషయానికి వస్తే.. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కు దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది. కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ను కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ను నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? చైనా కుట్రను అఖండ రుద్ర ఎలా అడ్డుకున్నాడు? సనాతన ధర్మాన్ని తుడిచి వేయాలని వారు చేసిన కుతంత్రాన్ని ఎలా ఎదుర్కొన్నాడు? వైరస్ ను రూపుమాపడం కోసం జనని టీమ్ తయారు చేసిన వాక్సిన్‌ను నాశనం చేయాలనుకున్న వారి కుట్రలను ఎలా భగ్నం చేశాడు? భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ చిత్రం కలెక్షన్లపై నెటిజన్లు ఆసక్తి చూపడంతో గూగుల్ ట్రెండ్స్‌లోనూ టాప్‌లో కొనసాగుతోంది.




# గీతాంజలి రీ రిలీజ్

భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్ పై సి. పద్మజ నిర్మించిన 'గీతాంజలి' చిత్రం 1989లో విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ (చెన్నై మినహాయించి) రీ-రిలీజ్ హక్కులని శ్రీపద్మినీ సినిమాస్ అధినేత బూర్లె శివప్రసాద్ గతంలోనే పొందారు. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగార్జున , గిరిజ షట్టర్ హీరో, హీరోయిన్లుగా నటించగా విజయకుమార్, సుమిత్ర, విజయ్ చందర్, డిస్కో శాంతి, సుత్తివేలు, ముచ్చర్ల అరుణ్, షావుకారు జానకి, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇళయరాజా సంగీతం సమకూర్చిన ఈ సినిమా అప్పట్లో పెద్ద మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఇప్పటికీ సంగీత ప్రియుల పెదాలపై ఈ పాటలు నర్తిస్తూనే ఉంటాయి. 'గీతాంజలి' సినిమాను 4 కె డిజిటల్‌లో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో త్వరలో రీ-రిలీజ్ చేయబోతున్నారు. అద్భుతమైప ఈ చిత్రాన్ని ఎంతో ప్రేమతో ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకం ఉందని బూర్లె శివప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాలయ్యకు ఎదురెళితే మనకే రిస్క్..



బాలకృష్ణకు ఒకడు ఎదురెల్లినా వాడికే రిస్క్.. ఒకడికి బాలకృష్ణ ఎదురొచ్చినా వాడికే రిస్క్..అందుకే డిసెంబరు 12న విడుదల కావాల్సిన మా 'సైకో సిద్ధార్థ్' మూవీని వాయిదా వేశాం.. అని నటుడు నందు సరదాగా వ్యాఖ్యానించారు. శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ, నందు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో శనివారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొని మాట్లాడింది.

ఈ సందర్భంగా నందు నటించిన 'సైకో సిద్ధార్థ్' మూవీ విడుదల వాయిదా గురించి విలేకరులు ప్రశ్నించగా, బాలయ్యబాబు 'అఖండ2' డిసెంబరు 12న విడుదల చేస్తున్నారని ప్రకటించగానే, రానా అన్న, సురేశ్ బాబు పిలిచి.. బాలయ్య సినిమా వస్తుంటే మనం పక్కకు వెళ్లాలి. మన మూవీ తర్వాత విడుదల చేసుకుందాం అన్నారు. ఆయనపై గౌరవంతో మా సినిమా వాయిదా వేసుకున్నాం. ఈ విషయం తెలిసి బాలకృష్ణ ఫ్యాన్స్ మాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. కలిసి 'అఖండ-2' చూద్దామని థియేటర్‌కు తీసుకెళ్లారు. మేము కూడా మూవీ బాగా ఎంజాయ్ చేశాం. త్వరలోనే బాలయ్య బాబును కలుస్తా' అని నందు చెప్పారు.

కాగా 'దండోరా' మూవీలో నటనపరంగా తన పాత్ర మరో స్థాయిలో ఉంటుందని నటుడు శివాజీ అన్నారు. ఇటీవల తాను పోషించిన పాత్రలతో పోలిస్తే ఇది పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు. "ప్రస్తుతం సమాజంలో డబ్బున్న వాళ్ళు, లేని వాళ్లు మాత్రమే ఉన్నారు. సినిమా కథలు కూడా అక్కడి నుంచే మొదలవుతాయి. వ్యూస్ కోసమే సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎవరి వ్యాపారం వారిది అన్నట్లు అయిపోయింది. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. సామాన్య ప్రేక్షకుడికి టికెట్ ధరలు అందుబాటులో ఉండాలి. మల్టీప్లెక్స్ నిర్వాహకులకు వాళ్ల కారణాలు వాళ్లకు ఉండవచ్చు. కానీ, కాఫీ రూ. 350 ఉండటం ఏంటండీ? ఈ రేట్లు చూసే ప్రేక్షకులు భయపడుతున్నారు. ఇది నిర్మాతలు, ఎగ్జిబిటర్స్‌కు సంబంధం లేని విషయం. ప్రభుత్వం మాత్రమే బాధ్యత తీసుకోవాలి. ధరల నియంత్రణ వ్యవస్థల వల్లే సాధ్యం. కోర్టులు కూడా అదే చెబుతున్నాయన్నారు. అన్నారు.

## ఈ టీవీ విన్‌లో
# 'రాజు వెడ్స్ రాంబాయి'




చిన్న చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్ నుంచి వచ్చిన ఈ చిత్రం విమర్శకులను సైతం మెప్పించింది. అఖిల్, తేజస్విరావ్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సాయిలు కంపాటి తెరకెక్కించారు. రాహుల్ మోపిదేవితో కలిసి దర్శకుడు వేణు ఊడుగుల నిర్మించారు. చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, తదితరులు కీలక పాత్రలు పోషించారు. గత నెల 21న థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.. డిసెంబరు 18వ తేదీ నుంచి తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈటీవీ విన్ పోస్టర్ పంచుకుంది. అంతేకాదు, మరో సర్‌ప్రైజ్‌ను కూడా చెప్పింది. ఈ మూవీ ఎక్స్‌టెండెడ్ కట్‌ను ఓటీటీలో విడుదల చేయనున్నట్లు తెలిపింది. థియేటర్లో ఈ మూవీ రన్‌టైమ్ 2 గంటల 15 నిమిషాలు కాగా, ఎక్స్‌టెండెడ్ కట్లో మరికొన్ని సన్నివేశాలను జోడించి విడుదల చేయనున్నారు.

# గల్ఫ్ దేశాల్లో దురంధర్‌పై నిషేధం




బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన తాజా చిత్రం 'దురంధర్' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం భారతదేశంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ, మొదటి వారాంతం కంటే కూడా వీక్‌డేస్‌లో ఎక్కువ వసూళ్లు సాధించి ట్రేడ్ పండితులను ఆశ్చర్యపరిచింది. ఈ చిత్రం ఇప్పటివరకు దేశంలోనే రూ. 218 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ మార్కెట్ లో కూడా ఈ చిత్రం దూసుకుపోతున్న తరుణంలో, చిత్ర బృందానికి ఊహించని పెద్ద షాక్ తగిలింది. రణ్‌వీర్ సింగ్ సినిమాకు వసూళ్ల పరంగా కీలకమైన గల్ఫ్ దేశాలన్నింటిలో 'దురంధర్' చిత్రాన్ని నిషేధించారు. సినిమాను అక్కడ విడుదల చేయడానికి చిత్ర బృందం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, గల్ఫ్ దేశాల సెన్సార్ బోర్డుల నుండి వారికి క్లియరెన్స్ లభించలేదు. దీంతో బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈలలో దురందర్ ప్రదర్శనకు నోచుకోలేదు. ఈ నిర్ణయానికి ప్రధాన కారణం.. సినిమాలో పాకిస్తాన్‌కు వ్యతిరేకమైన అంశాలు, దాని రాజకీయ వైఖరిని విమర్శించే కంటెంట్ ఉండటమే అని తెలుస్తోంది.

గల్ఫ్ దేశాలు భారతీయ చిత్రాలకు అత్యంత ముఖ్యమైన ఓవర్సీస్ మార్కెట్‌లలో ఒకటి. పెద్ద బడ్జెట్ సినిమాల లాభాల్లో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ దేశాలలో నిషేధం కారణంగా 'దురంధర్' చిత్రానికి కలెక్షన్ల పరంగా భారీగానే ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దేశభక్తి, రాజకీయ నేపథ్యం లేదా మతపరమైన అంశాలున్న భారతీయ చిత్రాలపై గల్ఫ్ సెన్సార్ బోర్డులు కఠినంగా వ్యవహరిస్తున్నాయని ఈ తాజా ఉదంతం మరోసారి స్పష్టం చేసింది. గతంలో 'ఫైటర్', 'స్కై ఫోర్స్', 'ది డిప్లొమాట్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3', 'ది కాశ్మీర్ ఫైల్స్' వంటి పెద్ద చిత్రాలు కూడా ఇటువంటి నిషేధాన్ని ఎదుర్కొన్నాయి.

ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన యాక్షన్ ఎంటర్ టైనర్ దురంధర్‌లో అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్ మాధవన్, రాకేష్ బేడీ, సారా అర్జున్ వంటి భారీ తారాగణం ముఖ్య పాత్రలు పోషించారు. 'దురంధర్' చిత్రం దేశీయంగా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించినప్పటికీ, గల్ఫ్ నిషేధం కారణంగా మొత్తం వసూళ్లపై దాని ప్రభావం ఎలా ఉంటుందనేది ఇప్పుడు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమైంది.